



RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం






కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 259 మంగళవారం, అక్టోబర్ 06 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com


# నేనే మీ రాజు.. నేనే మంత్రి..!

- బెదిరింపులు, దురుసు ప్రవర్తనపై సిబ్బంది ఆందోళన
- ములుగులో మహిళా సిబ్బంది పై బెదిరింపులు ఆరోపణలు
- వర్ధన్నపేటలో ప్రజాప్రతినిధితోనూ వివాదం?
- ఇన్వార్డ్ సిబ్బందిపై ఆంక్షలు.. దరఖాస్తుల స్వీకరణపై ఒత్తిడి
- సమాచార హక్కు దరఖాస్తులపైనా అభ్యంతరాల ఆరోపణలు
- ప్రజలతో దురుసు వ్యవహారం.. కార్యాలయానికి రావాలంటే అనుమతా?
- కింది స్థాయి సిబ్బందిపై అజమాయిషీ.. భయాందోళనలో ఉద్యోగులు
- గతంలో పనిచేసిన చోట్ల వ్యవహారశైలిపైనా విచారణకు డిమాండ్




**ఉమ్మడి వరంగల్ జోర్దార్ నిఘా బృందం**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఇటీవల విధుల్లో చేరిన ఓ ఉద్యోగి వ్యవహారశైలిపై కార్యాలయ సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు ఉద్యోగి గతంలో పనిచేసిన ప్రాంతాల్లోనూ వివాదాస్పద వ్యవహారశైలిపై ఫిర్యాదులు, సమస్యలు ఎదురైనట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలన్నింటిపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.ములుగు ప్రాంతంలో గతంలో విధులు నిర్వహించిన సమయంలో మహిళా సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. "నేను చెప్పింది వినాలి.. నేనే రాజు, నేనే మంత్రి.. నాకు ఎవ్వరిని ఏమి చేయాలో, ఎలా చేయాలో తెలుసు. జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మా మనుషులే ఉంటారు" అంటూ బెదిరించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా రెండు, మూడు నెలల జీతం నిలిపివేసి సదరు ఉద్యోగిని మానసికంగా వేధించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాధిత ఉద్యోగి అప్పటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ ఫిర్యాదు నుంచి బయటపడేందుకు సదరు ఉద్యోగిని ఒప్పించి, "తప్పు జరిగింది" అని చెప్పించుకుని వ్యవహారాన్ని సద్దుమణిగించుకున్నట్లు పలువురు పేర్కొంటున్నారు."అందితే జుట్టు.. అందకుంటే .... పట్టుకున్నట్లు" అన్న చందంగా పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించే శైలి ఉందని పలువురు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విధంగా వర్ధన్నపేటలోనూ గతంలో ఓ ప్రజాప్రతినిధితో వివాదం తలెత్తినట్లు, ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో అనంతరం బదిలీ జరిగినట్లు పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. అయితే ఈ విషయాలపై అధికారికంగా నమోదైన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.ప్రస్తుత కార్యాలయంలో ఇన్వార్డ్ సిబ్బందిపైనా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు, అధికారిక ఉత్తరాలు, ఇతర పత్రాలను స్వీకరించే విషయంలో "నాకు తెలియకుండా ఎలాంటి ఉత్తరాలు తీసుకోవద్దు" అంటూ సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో అధికారికంగా వచ్చిన ఉత్తరాన్ని స్వీకరించాలా.. వద్దా.. అనే సందిగ్ధంలో ఇన్వార్డ్ సిబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం కింద ప్రజలు సమర్పించే దరఖాస్తుల స్వీకరణ విషయంలోనూ అభ్యంతరాలు వ్యక్తమవు తున్నాయి. ప్రజలు చట్టబద్ధంగా సమాచారాన్ని కోరుతూ కార్యాలయానికి వచ్చినప్పుడు వారి దరఖా స్తులను స్వీకరించి, సంబంధిత అధికారికి చేరవే యాల్సి ఉండగా, దరఖాస్తులను స్వీకరించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. అంతేకాకుండా దరఖాస్తుదా రులకు సంబంధించిన విషయాలను జిల్లా ప్రజా సమాచార అధికారి దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలోనూ జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వివిధ ప్రభుత్వ పథకాలు, శాఖకు సంబంధించిన పనులు, దరఖాస్తులు, సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలతోనూ సదరు ఉద్యోగి దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా అధికారిని కలవడానికి ముందుగా తన అనుమతి తీసుకోవాలని, తన అనుమతి లేకుం డా కార్యాలయంలోకి రావద్దని చెబుతూ "ఇక్కడ నేనే మీ రాజును.. నేనే మంత్రి" అన్న తరహాలో మాట్లాడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు కార్యాలయానికి వచ్చే సందర్శకులు సైతం భయాందోళనలకు గురవుతున్నారని తెలుస్తోంది.కింది స్థాయి సిబ్బంది, చిరుద్యోగులపై కూడా అజమాయిషీ ప్రదర్శిస్తూ, వారిని మారుపేర్లతో పిలవడం, కన్ను గీటుతూ మాట్లాడటం, ద్వంద్వార్థాలు వచ్చేలా వ్యాఖ్యలు చేయడం వంటి వ్యవహారాలు ఉన్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో సిబ్బంది స్వేచ్ఛగా విధులు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని, ఏమి మాట్లాడినా సమస్యలు వస్తాయనే భయంతో మౌనంగా పనిచేస్తున్నామని పలువురు వాపోతున్నట్లు సమాచారం.ప్రభుత్వ సేవలు అందించాల్సిన కార్యాలయంలో ఉద్యోగుల మధ్య సమన్వయం, పరస్పర గౌరవం, ప్రజల పట్ల మర్యాదపూర్వక వ్యవహారం ఉండాల్సిన సమయంలో ఇలాంటి ఆరోపణలు వెలువడటం ఆందోళన కలిగించే అంశంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒక ఉద్యోగి వ్యవహారశైలిపై ఇంతటి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో వాటిని కేవలం అంతర్గత వివాదంగా పరిగణించకుండా ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు.సదరు ఉద్యోగి గతంలో పనిచేసిన కార్యాలయాల్లో నమోదైన ఫిర్యాదులు, బదిలీలకు సంబంధించిన కారణాలు, ప్రస్తుత కార్యాలయంలో సిబ్బంది, సందర్శకులు, దరఖాస్తుదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఉంటే వాటన్నింటినీ పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని పలువురు కోరుతుంన్నారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి భయాందోళనలు లేకుండా సేవలు అందేలా ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జోర్దార్ ఎఫెక్ట్

**●35 మంది ఫేక్ సర్టిఫికెట్లు సమర్పించిన జూనియర్ రిక్షాలను టర్నరీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డు**

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**
రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న పలువురు జూనియర్ లెక్చరర్ల ధృవీకరణ పత్రాల ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి 35 మంది జూనియర్ లెక్చరర్ల పేర్లు, వారు పనిచేస్తున్న కళాశాలలు, బోధిస్తున్న సబ్జెక్టులతో కూడిన జాబితా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అయితే జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన ఆయా వ్యక్తులు నకిలీ ధృవీకరణ పత్రాలు సమర్పించారని తుది నిర్ధారణగా భావించలేమని, సంబంధిత విద్యాశాఖ అధికారికంగా ధృవీకరించాల్సిన అవసరం ఉంది.
వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం ఎస్. రవిందర్ (ఇంగ్లీష్--జి.జె.సి. ఖానాపూర్, నిర్మల్), తిరుపతి పయ్యవుల (మ్యాథ్స్--జి.జె.సి. చందుర్తి, రాజన్న సిరిసిల్ల), ఎం. శంకరయ్య (ఇంగ్లీష్--జి.జె.సి. ఎల్లంతకుంట, రాజన్న సిరిసిల్ల), ఎం. రమాకాంత్ (మెట్స్--జి.జె.సి. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్), జె. రవీందర్ రావు (ఇంగ్లీష్--జి.జె.సి. మక్లూర్, నిజామాబాద్), ఎస్. సుధాకర్ (ఇంగ్లీష్--జి.జె.సి. ధర్మారం, పెద్దపల్లి), ఎ. రాజు (సివిక్స్--జి.జె.సి. రుద్రంగి, రాజన్న సిరిసిల్ల), శ్రీనివాస్ పటూరి (ఇంగ్లీష్--జి.జె.సి. కోనరావుపేట, రాజన్న సిరిసిల్ల), వంగా శ్రీనివాస్ (ఫిజిక్స్--జి.జె.సి. ధర్మారం, పెద్దపల్లి), మోహన్ అష్రఫ్ హుస్సేన్ (ఈడసీటీ--జి.జె.సి. బాయ్స్, గజ్వేల్, సిద్దిపేట), ఎస్. కృష్ణ (ఇంగ్లీష్--జి.జె.సి. రుద్రంగి, రాజన్న సిరిసిల్ల), పరాశరాములు ల్యాగాల (మ్యాథ్స్--జి.జె.సి. చేర్యాల, సిద్దిపేట), ఎన్. రాజేందర్ (కెమిస్ట్రీ--జి.జె.సి. గోదావరిఖని, పెద్దపల్లి), జి. ప్రసాద్ (కెమిస్ట్రీ--జి.జె.సి. చిన్నకోడూరు, సిద్దిపేట), బి. లలిత (సి.టి.--జి.జె.సి. సూర్యాపేట), బి. సంతోష్ రెడ్డి (జువాలజీ--జి.జె.సి. కల్వేర్, సంగారెడ్డి), సి. రవిందర్ (సి.టి.--జి.జె.సి. ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి), సిహెచ్. సత్యనారాయణ (మ్యాథ్స్--జి.జె.సి. గర్ల, మహబూబాబాద్), సిహెచ్. నరేందర్ (బాటనీ--జి.జె.సి. నేరేడుచర్ల, సూర్యాపేట), జి. మమత (ఇంగ్లీష్--జి.జె.సి. కరీంనగర్), జె. మల్లేశం (కామర్స్--జి.జె.సి. జోగిపేట్, సంగారెడ్డి), కె. అనసూయ (బాటనీ--జి.జె.సి. దిల్వార్‌పూర్, నిర్మల్), కాసురి తిరుపతి (ఇంగ్లీష్--జి.జె.సి. జమ్మికుంట, కరీంనగర్), ఎస్.కె. చంద్ పాషా (హిందీ--జి.జె.సి. అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం), పి. రమాదేవి (సి.టి.--జి.జె.సి. తాండూరు, వికారాబాద్), పి. యకయ్య (ఫిజిక్స్--జి.జె.సి. పినపాక, భద్రాద్రి కొత్తగూడెం), న్యామ బాలమల్లు (ఇంగ్లీష్--జి.జె.సి. బీర్పూర్, జగిత్యాల), కృష్ణ గంటా (సివిక్స్--జి.జె.సి. మధిర, ఖమ్మం), ఎం. రత్న కుమారి (సి.టి.--జి.జె.సి. కోదాడ, సూర్యాపేట), ఖాజా జఫరుద్దీన్ (ఫిజిక్స్--జి.జె.సి. గర్ల్స్, నల్గొండ), రమేష్ బండారి (జువాలజీ--జి.జె.సి. కోనరావుపేట, రాజన్న సిరిసిల్ల), ఎస్.కె. రోషన్ బీ (హిందీ--జి.జె.సి. వైరా, ఖమ్మం), ఆర్. సరిత (ఎకనామిక్స్--జి.జె.సి. ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి), రాజబాబు బురా (ఇంగ్లీష్--జి.జె.సి. కాటారం, జయశంకర్ భూపాలపల్లి), పి. అశోక్ (సివిక్స్--జి.జె.సి. కౌటాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్) పేర్లు ఈ జాబితాలో ఉన్నట్లు పేర్కొంటున్నారు.మరి కొందరు జూనియర్ లెక్చరులు కొందరు ప్రిన్సిపాల్ లు కూడా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల ఉన్నట్లు ప్రభుత్వం దృష్టిలో ఉంది మరికొందరి బండారం త్వరలో బయటపడే అవకాశాలున్నాయి.

## కరీంనగర్ జిల్లాలో బరితెగిస్తున్న సన్న బియ్యం

# రీసైక్లింగ్ మాఫియా!

**●రేషన్ బియ్యానికి బ్రాండెడ్ రంగులద్దుతూ ప్రజలను దోచుకుంటున్న వైనం**

**కరీంనగర్ జోర్దార్ )**
పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు యథేచ్ఛగా రీసైక్లింగ్ చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పథకం మరియు పీడీఎస్ బియ్యం పంపిణీని ఆసరాగా చేసుకుని, కొందరు రైస్ మిల్లుల యజమానులు సాగిస్తున్న ఈ దందా రోజురోజుకూ శ్రుతిమించుతోంది. తాజాగా కరీంనగర్ నగరంలో టాస్క్ ఫోర్స్ అధికారులు జరిపిన మెరుపు దాడితో ఈ అక్రమ మాఫియా గుట్టు మరోసారి రట్టయింది.?కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక రైస్ మిల్లులో భారీ ఎత్తున రీసైక్లింగ్ దందా సాగుతున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులకు పక్కా సమాచారం అందింది. దీంతో అధికారులు ఆ మిల్లుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని, సన్న బియ్యాన్ని కలిపి రీసైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. అంతటితో ఆగకుండా, ఆ అక్రమ బియ్యాన్ని 'జై శ్రీరామ్' పేరుతో ఉన్న బ్రాండెడ్ సంచుల్లో నింపి బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు తేల్చారు.

-కేవలం కరీంనగర్‌కే పరిమితం కాని మాఫియా
-ఈ రీసైక్లింగ్ నెట్‌వర్క్ కేవలం కరీంనగర్ జిల్లా కేంద్రానికే పరిమితం కాలేదు. జిల్లాలోని పలు ప్రధాన మండలాలకు ఈ దందా పాకింది:
-శంకరపట్నం మండలం
-హుజూరాబాద్ ప్రాంతం
-జమ్మికుంట మండలం
-ఈ ప్రాంతాల్లోని కొన్ని రైస్ మిల్లులు కేంద్రంగా ఈ అక్రమ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, అధికారులు కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.?నామమాత్రపు చర్యలే అక్రమాలకు ఊతం!?గతంలోనూ సివిల్ సప్లై కార్పొరేషన్ టాస్క్ ఫోర్స్ మరియు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పలుమార్లు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు.?అధికారుల దాడుల తర్వాత కొన్ని రోజులు మిల్లులు మూతపడటం, ఆ తర్వాత మళ్లీ నామమాత్రపు జరిమానాలు లేదా లంచాల ప్రభావంతో యధావిధిగా దందాను కొనసాగించడం పరిపాటిగా మారింది.
-కఠినమైన చట్టపరమైన చర్యలు లేకపోవడం, లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేయకపోవడం వల్లే ఈ మాఫియా మరింత రెచ్చిపోతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.?తక్షమే స్పందించాల్సిన అవసరం?ప్రస్తుతం , కరీంనగర్ ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ అధికారులు చేపడుతున్న ప్రతి మిల్లు తనిఖీలోనూ ఈ రీసైక్లింగ్ బండారం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ప్రజలకు చేరాల్సిన సన్నబియ్యం, కొద్దిమంది అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుండటంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.?జిల్లా యంత్రాంగం మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు కేవలం అడపాదడపా దాడులతో సరిపెట్టకుండా, ఈ మాఫియా వెనుక ఉన్న అసలు సూత్రధారులు మరియు రాజకీయ అండదండలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతీ రైస్ మిల్లుపై నిరంతరం నిఘా ఉంచి, రీసైక్లింగ్ పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది.

## జోర్దార్ పత్రిక కథనంతో కదిలిన యంత్రాంగం.. సన్న ధాన్యం ఎఫ్‌సీఐ

# కన్వర్షన్ ఉత్తర్వులు రద్దు!

- ●సంచలన నిర్ణయం: సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గారి కీలక ఉత్తర్వులు.
- ●అవినీతి అక్రమాలకు చెక్: సన్న ధాన్యాన్ని కామన్ గ్రేడ్‌గా మార్చి రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూరుస్తున్న కుంభకోణానికి అడ్డుకట్ట.
- ●మొట్టమొదటి సంచలనం: రాష్ట్రవ్యాప్తంగా ఈ స్కామ్‌ను బట్టబయలు చేసిన 'జోర్దార్ తెలుగు దినపత్రిక'.
- ●హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజ సంఘులు: జోర్దార్ పత్రిక పోరాటాన్ని, ప్రభుత్వ నిర్ణయాన్ని కొనియాడుతున్న రైతులు మరియు ప్రజలు.

**హైదరాబాద్: జోర్దార్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖలో కలకలం రేపిన భారీ అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. సన్న ధాన్యాన్ని ఎఫ్‌సీఐ కి నిబంధనలకు విరుద్ధంగా కామన్ గ్రేడ్‌గా మార్చి, కొందరి రైస్ మిల్లర్లకు అడ్డగోలుగా లాభాలు చేకూరుస్తున్న కుంభకోణంపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర గారు ఈరోజు సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు.ఈ అక్రమాలకు సంబంధించి ఎఫ్‌సీఐకి కన్వర్ట్ చేసిన ధాన్యం ప్రక్రియను తక్షణమే నిలిపివేస్తూ, ఆ ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

**'జోర్దార్' పత్రిక సంచలన కథనమే ఊతమిచ్చింది:**
రాష్ట్రంలో రైస్ మిల్లర్లు, అధికారుల కుమ్మక్కుతో సాగుతున్న ఈ అవినీతి లీలలను, ప్రజాధనం పక్కదారి పడుతున్న వైనాన్ని 'జోర్దార్ తెలుగు దినపత్రిక' మొట్టమొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగులోకి తెచ్చింది. పక్కా ఆధారాలతో జోర్దార్ పత్రిక ప్రచురించిన సంచలనాత్మక వార్తా కథనం రాష్ట్ర రాజకీయాల్లోనూ, అధికార వర్గాల్లోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టించింది.

**రైతులు, ప్రజల హర్షం:**
జోర్దార్ దినపత్రిక చొరవ మరియు దర్యాప్తు ఫలితంగానే ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ నిర్ణయం తీసుకుందని రైస్ మిల్లర్లు, సామాన్య ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున కొనియాడుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా జోర్దార్ పత్రిక సాధించిన 300 కోట్ల ప్రజాదనాన్ని కపడిన ఈ ఘన విజయానికి అన్ని వర్గాల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్ణయంతో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడినట్లయింది.

## ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు..

# ప్రత్యేక పాలసీకి తెలంగాణ సర్కార్ ప్లాన్



**హైదరాబాద్ :**తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు.విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇదే సమావేశం లో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ ఏంది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## కొత్తగట్టు-గొల్లపల్లి అండర్‌పాస్ పూర్తయ్యే వరకు

# వరంగల్-కరీంనగర్ హైవే ప్రారంభోత్సవం చేయవద్దు

- **ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దు - డా. బండారి రాజ్‌కుమార్ హెచ్చరిక**

**(కరీంనగర్: జోర్దార్ ప్రతినిధి)** శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు--గొల్లపల్లి మార్గంలో అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయకుండా వరంగల్--కరీంనగర్ హైవే ప్రారంభోత్సవం చేయవద్దని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా. బండారి రాజ్‌కుమార్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ ప్రాంతంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, గ్రామ ప్రజలు, రైతులు నిత్యం రోడ్డు దాటాల్సి వస్తుందని, అండర్‌పాస్ లేకుండా హైవేను అందుబాటులోకి తీసుకురావడం వారి భద్రతకు ప్రమాదకరమని పేర్కొన్నారు.

"అభివృద్ధి పేరుతో ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు---ప్రమాదం జరగకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి. కొత్తగట్టు--గొల్లపల్లి వద్ద అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే వరంగల్--కరీంనగర్ హైవే ప్రారంభోత్సవం చేయాలి. పిల్లలు, గ్రామ ప్రజల ప్రాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు" అని డా. రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత హైవే అధికారులు వెంటనే స్పందించి అండర్‌పాస్ నిర్మాణంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అండర్‌పాస్ పూర్తి కాకుండా హైవే ప్రారంభోత్సవానికి ప్రయత్నిస్తే గ్రామ ప్రజలతో కలిసి జనసేన పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపడుతుందని హెచ్చరించారు. "ముందు అండర్‌పాస్ --- ఆ తర్వాతే హైవే ప్రారంభోత్సవం" అని డా. బండారి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

# సింగరేణి యాజమాన్యానికి రెండు నెలల డెడ్‌లైన్!

# మెడికల్ బోర్డా.. కార్మికుల జీవితాలతో ఆటలా?"

- **"అన్‌ఫిట్ చేయాల్సిందే.. లేదంటే ఆమరణ దీక్ష!"**
- **మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసిన ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలి**
- **లేకపోతే సింగరేణి గేటు ఎదుట ఆమరణ దీక్ష**
- **కార్మికుల హక్కుల కోసం తాడోపేడో తేల్చుకుంటాం: కల్వకుంట్ల కవిత**




**సింగరేణి జోర్దార్ ప్రతినిధి:** సింగరేణి కార్మికుల మెడికల్ అన్‌ఫిట్ సమస్యపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత యాజమాన్యానికి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి న్యాయం చేసి, నిబంధనల మేరకు అన్‌ఫిట్‌గా ప్రకటించి వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి రెండు నెలల గడువు ఇస్తున్నామని, అప్పటికీ స్పందించకపోతే సింగరేణి గేటు ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు.

**బొగ్గు కార్మికుడి చెమటతోనే దేశానికి వెలుగులు!**

సింగరేణి కార్మికులు భూగర్భంలో ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు వెలికితీస్తూ దేశానికి, రాష్ట్రానికి వెలుగులు అందిస్తున్నారని కవిత అన్నారు. కుటుంబాలకు దూరంగా, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించే కార్మికులు అనారోగ్యానికి గురైన సమయంలో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై ఉందన్నారు. సింగరేణి కార్మికులు తెలంగాణ ఆస్తి అని, వారి శ్రమతో సంస్థకు ఆదాయం వస్తుండగా అదే కార్మికుడు అనారోగ్యంతో విధులు నిర్వహించలేని పరిస్థితికి చేరుకున్నప్పుడు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని పేర్కొన్నారు.

**హామీలు ఘనం.. అమలు మాత్రం నామమాత్రం!**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సింగరేణి కార్మికులకు మెడికల్ అన్‌ఫిట్ విషయంలో అనేక హామీలు ఇచ్చిందని కవిత ఆరోపించారు. నెలకు రెండు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని, ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు రెండేళ్ల పాటు మెడికల్ బోర్డుల నిర్వహణపై నిర్లక్ష్యం చూపిందని ఆమె ఆరోపించారు. కార్మికుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో బోర్డులు నిర్వహించినప్పటికీ, అన్‌ఫిట్‌గా ప్రకటించిన వారి శాతం తక్కువగా ఉండటం పట్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

**20 శాతం.. 10 శాతం.. 12 శాతం.. ఇదేనా కార్మికులకు న్యాయం?**

తాము వెల్లడించిన వివరాల ప్రకారం మొదటి మెడికల్ బోర్డులో సుమారు 20 శాతం, రెండో బోర్డులో 10 శాతం, మూడో బోర్డులో 12 శాతం మందినే అన్‌ఫిట్‌గా ప్రకటించారని కవిత తెలిపారు. ఇలాంటి పరిమిత స్థాయి బోర్డుల నిర్వహణతో వేలాది మంది కార్మికుల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రశ్నించారు. కార్మికుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడా? విధులు నిర్వహించే పరిస్థితిలో ఉన్నాడా? అనే అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**'సేవ్ సింగరేణి'తో కార్మికుల పక్షాన పోరాటం**

సింగరేణి కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 'సేవ్ సింగరేణి' కార్యక్రమం చేపట్టామని కవిత తెలిపారు. సింగరేణి పరిధిలోని గనుల వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలను తెలుసుకుని, వారి తరపున గొంతెత్తామని చెప్పారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి వెంట ఉంటామని, టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

నెలకు రెండు.. అవసరమైతే మూడు బోర్డులు పెట్టాలి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు నెలకు కనీసం రెండు, అవసరమైతే మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. ఒక్కో బోర్డుకు పరిమిత సంఖ్యలో కార్మికులను పిలిచి సమస్యను సాగదీయకుండా, దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రెండు నెలల తర్వాత ఉద్యమం ఉగ్రరూపం**

సింగరేణి యాజమాన్యానికి రెండు నెలల సమయం ఇస్తున్నామని కవిత స్పష్టం చేశారు. ఈ వ్యవధిలో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "కార్మికుల సమస్య పరిష్కారం అయ్యే వరకు వారితో కలిసి పోరాడుతాం. అవసరమైతే సింగరేణి గేటు ఎదుట ఆమరణ దీక్షకు దిగుతాం" అని కవిత హెచ్చరించారు.

**కార్మిక కుటుంబాల బాధ్యత ప్రభుత్వానిదే!**

అనారోగ్యంతో పని చేయలేని స్థితికి చేరుకున్న కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడం కేవలం ఉద్యోగ నియామక ప్రక్రియగా చూడకూడదని, అది కార్మిక కుటుంబానికి సంబంధించిన జీవన సమస్యగా చూడాలని కవిత పేర్కొన్నారు. సింగరేణి కోసం జీవితాన్ని ధారపోసిన కార్మికులకు చివరి దశలో ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, రెండు నెలల గడువు అనంతరం తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

# సేవలకు ప్రశంసలు



**కరీంనగర్,(జోర్దార్ ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా సీపీ గౌస్ ఆలం అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ, వారి ఆచారాలు, పండుగల్లో పాల్గొంటూ ప్రజల అభిమానం పొందుతున్నారని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పండుగలు, ర్యాలీలు, సభలు, ఇతర కార్యక్రమాలకు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే స్పందించి దర్యాప్తు చేపట్టడం, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ముజాహిద్ హుస్సేన్ అన్నారు. క్రీడా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ క్రీడాకారు లతో మమేకమవుతున్న సీపీ గౌస్ ఆలం వల్ల కరీంనగర్ పోలీస్ శాఖకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో మంచి గుర్తింపు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# రామగిరిలో ప్రజావాణి..

# 8 అర్జీల స్వీకరణ




**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:** రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 మంది మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 8 అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీల్లో విద్యుత్ శాఖకు సంబంధించి ఒకటి, రెవెన్యూ శాఖకు సంబంధించి మూడు, ఉపాధి హామీ పనులకు సంబంధించి ఒకటి, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మూడు అర్జీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ బి. శైలజరాణి సూచించారు. కార్యక్రమంలో డీటీ వై. మానస, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏఈపీఆర్ వరలక్ష్మి, ఇన్‌చార్జి ఏపీఓ వి. మౌనిక, ఏపీఎం డి. పద్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గడ్డం వెంకటస్వామి జయంతి**

రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శైలజరాణి, ఎంపీఓ సమ్మిరెడ్డి, డి. ఉమేష్, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కోమటిపల్లిపై రైల్వే ఫ్లైఓవర్

# ప్రతిపాదనను మార్చాలి



**హసన్ పర్తి,(జోర్దార్ ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ కోమటిపల్లి గ్రామం మీదుగా ప్రతిపాదించిన రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ మార్గాన్ని మార్చాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ప్రతిపాదిత మార్గం దాదాపు 100 నుంచి 150 ఇళ్లతో పాటు వ్యవసాయ భూముల మీదుగా వెళ్తుండటంతో తమ నివాస గృహాలు, జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గంలో ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## చిట్యాలలో నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక



**చిట్యాల,(జోర్దార్ ప్రతినిధి)** చిట్యాల హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించే దేవి శరన్నవరాత్రులు, 2027 శ్రీరామనవమి, గణపతి నవరాత్రి ఉత్సవాల కోసం నూతన ఉత్సవ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పెద్దలు, మహిళలు, యువకులతో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఏర్పాటు చేశారు.

అధ్యక్షుడిగా సరిగొమ్ముల రాజేందర్, ఉపాధ్యక్షులుగా గుండ జనార్ధన్, చిలుముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గుర్రపు తిరుపతి, కోశాధికారులుగా తాటిపల్లి శ్రీనివాస్, క్యాతం మార్కండేయలను ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా ఆరెపల్లి నరసింహారాములు, సహాయ కార్యదర్శిగా గంగాధరి రవీందర్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు.

# ప్రజావాణిలో పెట్రోల్ పోసుకున్న వ్యక్తి



**వరంగల్,(జోర్దార్ ప్రతినిధి)** దుగ్గొండి మండలం పోనకల్‌కు చెందిన గట్ల సురేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న ఘటన చోటుచేసుకుంది. వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనతో మాట్లాడి వివరాలు తెలుసుకుని వాగ్మూలం నమోదు చేశారు. తన సమస్యపై గతంలో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అంశం నర్సంపేట సివిల్ జడ్జి కోర్టులో కేసు నంబర్ 199/224గా పెండింగ్‌లో ఉందని, కోర్టు తీర్పు అనంతరం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

అనంతరం సురేందర్ తన చర్యపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ ఇకపై ఇలాంటి పొరపాటు చేయనని వాగ్మూలం ఇచ్చారు.

సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుందని, తొందరపాటు నిర్ణయా లు తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో

# సేవా కార్యక్రమాలు



**వడ్డేపల్లి,(జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పక్షంలో భాగంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్‌ను సన్మానించి, చిన్నారులకు పండ్లు, పాలు, బిస్కెట్లు, గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. చిన్నారులకు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి ఖని గని కార్మికుల సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి



- **గని మేనేజర్ కు వినతిపత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు.**

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** శాంతిఖని బొగ్గు గనిలో పనిచేస్తున్న కార్మికుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఏఐటియుసి నాయకులు సోమవారం గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, కార్మికులు పని స్థలాల్లో రక్షణ పరికరాలు, పనిముట్లు, భద్రత సామాగ్రి, లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గతంలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా రక్షణ పరికరాలు, పనిముట్లు, కార్మికులకు వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ జెన్కో నుండి సింగరేణి సంస్థకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, లేనిచో ఈ నెల 9న జెన్కో ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెంచరించారు.

# ప్లాస్టిక్ నిషేధానికి వాకర్ల వినతి



హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ వాకర్ సభ్యులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం కలుషితమవడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్‌కు బదులుగా గుడ్డ, జూట్ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, వాకర్ సభ్యులు శ్రీనివాసు, సాయి, సారయ్య, సమ్మయ్య, వేల్పుల రత్నం, మట్టెడ ప్రకాష్, రాజమౌళి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు గైర్హాజరు



రాజోలి,(జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి) రాజోలి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కొంతమంది మండల అధికారులు గైర్హాజరు కావడం, మరికొందరు ఆలస్యంగా హాజరు కావడంపై అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ప్రజలు ప్రజావాణికి వస్తున్నప్పటికీ అధికారులు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి నోడల్ అధికారికి వినతిపత్రం అందజేసి, గైర్హాజరైన, ఆలస్యంగా హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజావాణికి అధికారులు సమయపాలనతో తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

■ ఎస్పీ




ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి):ఆదిలాబాద్ జిల్లాలో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గత వారం రోజుల్లోనే జిల్లాలో 27 సైబర్ మోసాల ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

లోన్ యాప్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్, మ్యాట్రిమోనియల్ మోసాల పేరుతో పలువురు బాధితులు నగదు కోల్పోయినట్లు పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, వాట్సప్ సందేశాలు, సోషల్ మీడియా లింకులను నమ్మవద్దని సూచించారు.

సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని, అవసరమైతే 100/112కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ, పిన్, సీవీవీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని, అనధికార లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని హెచ్చరించారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకుండా మెడికల్ షాప్..

## మూసివేసి గంటల్లోనే తెరిపించారు

హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)హుజురాబాద్ పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా గత రెండేళ్లుగా కొనసాగుతున్న ఓ మెడికల్ షాప్‌పై మున్సిపల్ అధికారులు సోమవారం చర్యలు తీసుకున్నారు. సూపర్ బజార్ రోడ్డులోని నాగలింగం వైద్యశాల ప్రాంగణంలో దేవేందర్ నిర్వహిస్తున్న శ్రీనివాస మెడికల్ షాప్‌ను అధికారులు మూసివేశారు.

మున్సిపల్ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని గతంలో పలుమార్లు నోటీసులు, హెచ్చరికలు జారీ చేసినప్పటికీ నిర్వాహకుడు పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. దీంతో దుకాణాన్ని మూసివేశారు. అయితే దుకాణం మూసివేసిన కొద్దిసేపటికే నిర్వాహకుడు అధికారులను కలిసి త్వరలోనే ట్రేడ్ లైసెన్స్ తీసుకుంటానని హామీ ఇవ్వడంతో అధికారులు తాత్కాలికంగా దుకాణం తెరిచేందుకు అవకాశం కల్పించారు.




చర్యలు తీసుకోకుండా వెసులుబాటు ఇవ్వడంపై చర్చరెండేళ్లుగా లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించిన నిర్వాహకుడిపై జరిమానా వంటి కఠిన చర్యలు తీసుకోకుండా గంటల వ్యవధిలోనే దుకాణాన్ని తెరిపించడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నప్పటికీ ఇలా వెసులుబాటు కల్పించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయమై మున్సిపల్ మేనేజర్ భూపాల్‌రెడ్డిని వివరణ కోరగా.. ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంతోనే మెడికల్ షాప్‌ను మూసివేసినట్లు తెలిపారు. నిర్వాహకుడు త్వరలో నిబంధనల ప్రకారం లైసెన్స్ తీసుకుంటానని విజ్ఞప్తి చేయడంతో తాత్కాలికంగా అవకాశం కల్పించామని చెప్పారు. పట్టణంలో ఎవరైనా మున్సిపల్ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# హుజురాబాద్ ప్రజావాణిలో 14 దరఖాస్తులు



హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 నుంచి 1:00 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు ఎంపీడీవో నోడల్ అధికారి తూర్పాటి సునీత మున్సిపల్ కమిషనర్ కిషన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రెవిన్యూ 3, మున్సిపల్ 4,విద్యుత్ 1,ఎక్సైజ్ 1, హౌసింగ్ 5, దరఖాస్తులు వచ్చాయని సంబంధిత శాఖ అధికారులు వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు క్లస్టర్ పథకాలపై అవగాహన




అయిజ,(జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి): అయిజ పట్టణంలోని చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ క్లస్టర్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్ఎంఈ సహకారంతో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజర్ శ్యామల, అసిస్టెంట్ మేనేజర్ అన్వేష్ పాల్గొని పథకాలు, దరఖాస్తు విధానం, ప్రయోజనాలపై వివరించారు. ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్య క్షుడు డాన్ వీరన్న, ఉపాధ్యక్షుడు షర్ఫుద్దీన్, కార్యదర్శి పసలాది బసవరాజు, కోశాధికారి కసా వెంకటేష్, డైరెక్టర్లు, మేనేజర్ సత్యనా రాయణ, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురి అరెస్ట్



■ టాస్క్ ఫోర్స్ ఏసిపి శ్రీనివాస్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోనీ హనుమాన్ బస్తీలో, పేకాట ఆడుతున్న ఏడుగురిని ఆదివారం రాత్రి అరెస్టు చేశామని, టాస్క్ ఫోర్స్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని ముందస్తు సమాచారం మేరకు, బస్తీలోని ఇంట్లో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను వారి వద్ద నుండి పదివేల 480 రూపాయలు ఏడు సెల్ ఫోన్లు, ఒక సిడి100 ద్విచక్ర వాహనాన్ని, పేకముక్కలను స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ కొరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

ఈ దాడిలో వన్టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండా రమేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ భారీ ర్యాలీ



హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్‌తో కలిసి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ర్యాలీలో పాల్గొన్నారు. కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు నినాదాలు చేశారు.

# విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి

■ ఎంఈఓ ఏ. శ్రీనివాస్

హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు, ఆసక్తులను గుర్తించి వాటికి అనుగుణంగా శిక్షణ అందించాలని హసన్‌పర్తి ఎంఈఓ ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని స్కిల్ స్టార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మూడు రోజుల కౌశల్ బోధ్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వృత్తి విద్యా బోధకులు, ఎంపిక చేసిన సుమారు 120 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు వృత్తి విద్యా నైపుణ్యాలను అందించడం ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 'చేసి నేర్చుకోవడం' ద్వారా ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ ఉపాధ్యాయులు, వృత్తి విద్యా బోధకులు పాల్గొన్నారు.




# ప్రమాదంలో గాయపడిన గ్రామ శాఖ అధ్యక్షుడిని పరామర్శించిన ప్రణవ్

హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి) హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల అనిల్ ఇటీవల ప్రమాద వశాత్తు గాయపడగా, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, అనిల్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, గ్రామ సర్పంచ్సంధ్యారాణి–సంపత్, ఉప సర్పంచ్ బలరాం, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బస్ షెల్టర్ నిర్మించాలి



హసన్ పర్తి జోర్దార్ ప్రతినిది:హసన్ పర్తి నుండి కరీంనగర్, సిద్దిపేట వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం హసన్ పర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజూ ఈ ప్రాంతం నుంచి కరీంనగర్, సిద్దిపేట వైపు అనేక మంది ప్రయాణికులు బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే బస్సుల కోసం వేచి ఉండే సమయంలో ప్రయాణి కులకు సరైన వసతి లేకపోవడంతో ఎండ,వర్షం, వాతావరణ పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలిపారు.

ప్రధాన రహదారిపై బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు కూడా ఉందని స్థానికులు పేర్కొన్నారు.

ముఖ్యంగా వృద్ధులు, మ హిళలు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను స్థానికులు కోరుతున్నారు.

బస్ షెల్టర్ నిర్మాణంతో ప్రయాణికులకు ఎండ, వర్షం నుంచి రక్షణ లభించడంతో పాటు బస్సుల కోసం సురక్షితంగా వేచి ఉండే అవకాశం కలుగుతుందని స్థానికులు తెలిపారు.

# బతుకమ్మ, దసరా పండగలకు ముస్తాబవుతున్న

# వేములవాడ భీమేశ్వరాలయం

- ఈవో రమాదేవి ఆదేశాల మేరకు పనులను పరిశీలించిన ఈఈ రాజేష్




**వేములవాడ జోర్దార్ ప్రతినిధి:** దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్య క్షేత్రం వేములవాడ రాజ రాజేశ్వర దేవాలయం అభివృద్ధి పనుల వల్ల.. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అనుబంధ దేవాలయం అయిన భీమేశ్వరాలయం లో విధిగా భక్తులకు దర్శనాలు కొనసాగుతుండగా..

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతీకలైన సద్దుల బతుకమ్మ, విజయదశమి (దసరా) పర్వ దినాల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. భక్తులు ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ఆలయ యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది.

**విద్యుత్ కాంతులతో శోభాయమానం:**
ఉత్సవాల సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయానికి రంగురంగుల విద్యుద్దీపాలు, సీరియల్ సెట్లు, హై-మాస్ట్ ఫోకస్ లైట్లను అమర్చే పనులు వేగంగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ మండపంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలువుదీర్చేందుకు ప్రత్యేక పూజా మండపాన్ని సైతం సిద్ధం చేస్తున్నారు.

**భీమేశ్వర సదన్ వద్ద బతుకమ్మ, దాండియా వేడుకలు:**
మహిళా భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా బతుకమ్మ ఆడటానికి, కోలాటం, దాండియా నృత్యాలు చేయడానికి వీలుగా భీమేశ్వర సదన్ వద్ద ఉన్న విశాలమైన పార్కింగ్ ప్రదేశాన్ని సిద్ధం చేస్తున్నారు. అక్కడ విద్యుత్ వెలుగులతో పాటు భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. బతుకమ్మ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవస్థానం ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టారు.

**క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ఈఈ రాజేష్ :**
ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఆదేశాల మేరకు భీమేశ్వరాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, ముస్తాబు పనులను ఆలయ ఈఈ రాజేష్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. పనులన్నీ సకాలంలో పూర్తి కావాలని, వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారు వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ పీఆర్వో పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా వివరాలను తెలియజేశారు.

## బెల్లంపల్లిలో ఘనంగా కాక,వెంకటస్వామి

# 97వ జయంతి వేడుకలు



**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** స్వాతంత్ర సమరయోధుడు. తెలంగాణ ఉద్యమ కారుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి, " కాకా" 97వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి ఏఎంసీ ఏరియాలోని " కాకా" విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కాక స్మృతులను స్మరించుకునీ, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిలుముల శంకర్, సీనియర్ నాయకులు మల్లారపు చినరాజశీ, గెల్లి రాజలింగు, మతమారి సత్తిబాబు,జగన్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల వసంత, జంగం కల్పన, మేడి పున్నం చంద్రు, భేతి శ్రావణ్ కుమార్,నిజాముద్దీన్, ఇప్ప కుమారస్వామి,చిప్ప అర్చన, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం-అణుబాంబు కన్నా ప్రమాదం




పట్టణీకరణతో పాటు ప్లాస్టిక్ వాడకం కూడా పెరిగిందని అనేక నివేదికలు తెలుపుతున్నాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ను నిషేధిస్తూ కఠిన మైన నిబంధనలు తీసుకు వచ్చినప్పటికీ దాని వినయోగం ఏ మాత్రం తగ్గలేదు. మనం వాడి పడేసిన ఒక్క ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలవడానికి సగటున 450 ఏళ్లు పడుతుంది మరి కొన్ని బాటి ల్స్ పూర్తిగా భూమిలో కలిసి శిథిలం కావడానికి దాదాపు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. ప్లాస్టి క్ ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ బ్యాగులను వాడకంలోకి తీసుకు రావాలని ఆయా ప్రభుత్వా లు ప్రయత్నం చేస్తున్నాయి చికెన్, మటన్ దుకాణాలకు వెళ్ళినప్పుడు టిఫిన్ బాక్సు తీసుకు వెళ్లా అని హాటరీటల్స్ సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ స్పూన్, ప్లేట్లు, గ్లాసులు వాడకూడదని పర్యావ రణ వేత్తలు సూచిస్తు న్నారు. కిరాణం, హెటల్స్ నుంచి ఫుడ్, బట్టల షాపులలో కాటన్తో తయా రైన సంచులు తీసుకు వెళ్ళాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 500 బిలియన్ల ప్లాస్టిక్ బ్యాగులు వినియోగిస్తున్నారు. గడిచిన పది ఏళ్లలో ఎక్కువ ప్లాస్టిక్ తయారైందని నివేదికలు తెలుపుతున్నాయి సముద్రంలో ప్రతి సంవత్సరం 8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ కలసి పోతోంది ప్రతి నిమిషానికి ఒక లారీ ప్లాస్టిక్తో నిండుతుంది. 2050 నాటికి సముద్రాల లో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ ఉంటాయని నిపుణుల అంచనా. ప్రపంచ వ్యాప్తంగా నిమిషానికి దాదాపు పది లక్షల ప్లాస్టిక్ బాటిల్స్ కొంటున్నారు అందులో 14 శాతం రిసైక్లింగ్ అవుతోంది. కోకో కోలా, నెస్లే, యునిలివర్ వంటి 40 కంపెనీలు ప్లాస్టి క్ వినియోగాన్ని తగ్గిస్తామని ముందుకు వచ్చాయి. దీంతో మేలుతో పాటు భారత్ వంటి దేశాల్లో వేలా.. ది ఉద్యోగాలు వస్తాయని ప్లాస్టిక్ పొల్యూషన్ మేనేజ్ మెంట్ నిపుణులు అంటున్నారు. గతంలో శుభ కార్యాలల్లో అరటి ఆకులు, విస్తరాకులలో వడ్డించే వారు. నేడు తినే ప్లేట్లు, తాగే గ్లాసులు అన్నీప్లాస్టిక్ మయమే. ప్లాస్టిక్ పర్యావరణానికి ముప్పు పెరుగుతుంది. రోజు రోజుకు కొండలా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. పాలు, నీళ్లు, మందులు, కిరాణం, ఆహార పొట్లాలు మొదలు చివరకు గుడిలో ప్రసాదాలకు కూడా పాలిథిన్ కవర్లనే వాడుతున్నారు. ఒక రోజుల్లో.

గంట కూడా ప్లాస్టిక్ లేకుండా ఉండలేని పరిస్థితి, దానికి ప్రత్యమ్నాయం చూపలేక పోవడం జూట్, పేపర్, కాటన్తో తయారైన క్యారీ బ్యాగులను అధిక మొత్తంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రాలేక పోవడం ఇందుకు కారణాలుగా చెప్పోవచ్చు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించక పోతే ముందు తరాలు అణుబాంబు కంటే ప్లాస్టిక్ వ్యర్థాల వల్లనే పెనుముప్పును ఎదుర్కోవాల్సి వస్తుందని 2012లోనే సుప్రీం కోర్టు హెచ్చరిం చింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం దేశంలోని నగరాలలో రోజు కు 15 వేల టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. వాటిలో 900 టన్నులు మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి. మిగతా ఆరు వందల టన్నుల వ్యర్థాలు కాలు వలో, వీధులలో, ఖాళీ స్థలల్లో డంపింగ్ చేస్తు న్నారు ప్లాస్టిక్ కాలు ష్యంతో ఏటా 10 లక్షల పక్షులు లక్ష సముద్ర క్షీరదాలు చనిపోతున్నాయి. ఏటా 5.6 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు వాడి పడేస్తున్నారు. దీంతో పర్యావరణంపై ప్రభావం పడుతుంది. సముద్రంలో కలుస్తున్న వ్యర్థాలలో 60శాతం వాటా భారత్ కావడంతో ఆందోళన కలిగిస్తాం. ది. 2017 ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ గ్లోబల్ జనరల్ ప్రకారం సముద్రలోకి వ్యర్థాలను మోసుకు వచ్చే పది నదులలో మూడు ప్రధాన నదులు భారత్లోనే ఉన్నాయి. కొత్త రీసైక్లింగ్ ద్వారా 2025 నాటికి 90 శాతం డిస్పోజ బుల్ బాటిళ్ళను సేకరించాలని డ్రాఫ్ట్ పేర్కొంది. 2030 నాటికి డ్రాఫ్ట్ లోని అన్ని అంశాలు అమలు అయితే 30 వేల కొత్త ఉద్యోగాలు వస్తాయని 25.6 బిలియన్ డాలర్లు క్లీనప్ ఖర్చులు తప్ప తాయని సూచిస్తుంది. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు జరగనున్నాయి. కావున కొన్ని ప్రాంతాలలో వాడ కూడదని స్వచ్ఛందంగా పాలిథిన్ కవర్లు తీర్మానం చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పాలిథిన్ కవర్లు తిని మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా చూశాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను గౌరవిస్తూ సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుదాం.

**ఎన్.రాజేష్-కవి,జర్నలిస్ట్,**
**హైదరాబాద్-9849335757.**

# "నేటి తత్వ గీతాన్ని"

నేను నడుస్తున్న తత్వాన్ని!..
ఉన్నది ఉన్నట్టుగా చెప్పే వ్యక్తిత్వాన్ని!..
తాత ముత్తాతల
తరాలలోనుంచి రాలిపడ్డ వాక్యాన్ని...
లోతైన తత్వాన్ని
అందరినీ ప్రేరేపించే ప్రేమ తత్వగీతాన్ని!.....

సంద్రపు అలల తలలు పగిలిన
శబ్దాలలోనుంచి పుట్టిన పదాన్ని
అర్థంకాని ఎత్తుపల్లాలు మధ్య ఎగిసిపడే అర్థాన్ని
అక్షరం ముక్కతెలియని
మనసు లోతులో సుళ్లు తిరిగి ఒళ్లువిరిగిపడిన
భావవిస్ఫోటనాన్ని!..
ఓ సమగ్రతతో బయటపడ్డ వ్యక్తిత్వ తత్వాన్ని!..

ఒక్కసారి కళ్ళు తెరిచిచూడండి..
తత్వం యొక్క గుండె చప్పుళ్ళు ఘోష
నరనరాల్లో కొత్త ఉత్తేజాన్ని నింపే శ్వాస
ఎప్పటికైనా తత్వం తత్వంగానే ఉంటుంది

అనంతాన్ని తత్వంలో ముద్దుకుంటుంది!..
ఓ సృజనాత్మకతను కడుపులో
దాచుకుంటుంది!..
అందమైన అంతరంగంలో
అంతర్లీనంగా దాగిన తత్వాలు ఎన్నెన్నో
లోతైన దృష్టితోనే తత్వాన్ని చూడాలి...

ఎప్పుడంటే అప్పుడు తత్వం పుట్టదు!..
శ్వాసకి ఆలోచనకి రణం పుట్టినప్పుడే
మాటకి మనసుకు పోరాటం జరిగినప్పుడే

ఓ విధ్వంసంలోనే విషయం
కళ్ళు తెరిస్తేనేమస్తిష్కం గనిలోంచే
చిక్కటి తత్వం పుట్టేది!..
వ్యక్తిత్వం తలుపులు తెరిచేది!..
పదపదాన నిశబ్దంగా నిద్రిస్తుంది!..
ఓ సముచిత స్థానాన్ని కల్పించుకొని లేస్తుంది!..

తత్వం నిజమైన వ్యక్తిత్వం...
అనిర్వచనీయ అనుభూతిని..
ఇహ సౌఖ్యమునెల్లా సమకూర్చున్నాను
అన్ని పార్శ్వాలకు వెలుగునిచ్చే వినయాన్ని..
పదుగురికి పదునెక్కిన కరవాలాన్ని!..
ఉద్యమాలకు హృదయాన్ని...
మానసిక ప్రశాంతతకు నిలయాన్ని..
జనాన్ని సమీకరించే చైతన్యాన్ని...
అస్తమించని ఆశావాదాన్ని!..

అందరిలో జీవన తాత్విక కాంతుల్ని వెలిగిస్తా!..
రేపటి ఉదయానికి వెలుగును నింపుతా..
అన్ని బలాలు నాలోనే దళమై లేస్తా..
విలపించే గుండెలకు ఓదార్చే తత్వాన్ని!..
ప్రశ్నించే గొంతులకు ఊపిరై నిలిచే
నినాదాన్ని!..
ఎప్పుడూ మనది విజయకేతనమే..
అందుకే తత్వంలోనే మన వ్యక్తిత్వం
దాగివుంది!..

**అంబటి నారాయణ**
**నిర్మల్**
**9849326801**

## అంగన్వాడి ఉపాధ్యాయుల, ఆయాల

# సేవలు వెలకట్టలేనివి



- మాజీ ఎమ్మెల్యే ఆమ్రాజుల శ్రీదేవి.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** అంగన్వాడిలో పని చేసే ఉపాధ్యాయుల, ఆయాల, సేవలు వెలకట్టలేనివని మాజీ ఎమ్మెల్యే ఆమ్రాజుల శ్రీదేవి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, 25 సంవత్సరాల సుపరిపాలన, సందర్భంగా " సేవా సంకల్ప్ అభియాన్ " కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయులను, ఆయాలను, ఘనంగా సన్మానించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి హాజరై మాట్లాడారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవకు ప్రతీకగా జరుగుతున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు దేశవ్యాప్తంగా 'అంగన్వాడీ ఉత్సవాలు' ఘనంగా నిర్వహించబడుతున్నాయనీ, సమాజంలో పసిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయనీ అన్నారు.

దేశ భవిష్యత్తు ఆ దేశ బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందనీ, ఆ బాలలకు సరైన పోషకాహారం, ప్రాథమిక విద్యను అందించి వారిని భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, అంకితభావంతో పనిచేస్తున్నారని, కేంద్రానికి వచ్చిన ప్రతి చిన్నారినీ ప్రేమతో ఆప్యాయతగా చూసుకునే 'అంగన్వాడీ దీదీల' సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కన్వీనర్ పట్టి వెంకటకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, దూది ప్రకాష్ జీదుల రాములు, తోటపల్లి ఓం సాయి, ఇప్ప స్వామి, తదితర పార్టీ అభిమానులు, నాయకులు, పాల్గొన్నారు.

# సివిల్ సప్లై డిటి పై ప్రశంసల జల్లు

- వండర్ ఫుల్ ఆఫీసర్ మాచన రఘునందన్



సార్..మీరు మంచి పని చేస్తున్నారు.మీరు సూపర్.అంటూ..పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పై ప్రశంసల జల్లు కురిపించారు వావిలాల రైతులు.

వివరాల్లోకి వెళ్తే..

ప్రభుత్వం కేటాయించిన లెవీ ధాన్యం నిల్వ లో అక్రమాలకు పాల్పడిన అన్నపూర్ణ రైస్ మిల్లు పై కఠిన చర్య తీసుకున్నట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన వావిలాలలో ఉన్న అన్నపూర్ణ రైస్ మిల్లు లో..సమగ్ర తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఆగస్టు లో విజిలెన్స్ బృందం తనిఖీ లో మిల్లు లో ఉండాల్సిన ధాన్యం పరిమాణం లో హెచ్చు వ్యత్యాసం ఉన్నట్టు తేలిందని..దరిమిలా సదరు మిల్లు లో మరో మారు ఇటీవల ఫిజికల్ రీ వెరిఫికేషన్ జరిపి నివేదిక సమర్పించాక..ధాన్యం పక్క దారి పట్టిన విషయం విదితమైన దరిమిలా సోమవారం నాడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాలకుర్తి తాసిల్దార్ తో కలిసి సంయుక్త పంచనామా నిర్వహించారు.తదనంతరం మిల్లు ను తాసిల్దార్ అధీనం లోకి అప్పజెప్పారు.

# ప్రజావాణిలో పెట్రోల్ పోసుకున్న వ్యక్తి



**వరంగల్,(జోర్దార్ ప్రతినిధి)** దుగ్గొండి మండలం పోనకల్కు చెందిన గట్ల సురేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న ఘటన చోటు చేసుకుంది.

వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనతో మాట్లాడి వివరాలు తెలుసుకుని వాగ్మూలం నమోదు చేశారు.

తన సమస్యపై గతంలో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అంశం నర్సంపేట సివిల్ జడ్జి కోర్టులో కేసు నంబర్ 199/224గా పెండింగ్లో ఉందని, కోర్టు తీర్పు అనంతరం చర్యలు తీసుకుంటా మని అధికారులు తెలిపారు.

అనంతరం సురే ందర్ తన చర్యపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ ఇకపై ఇలాంటి పొరపాటు చేయనని వాగ్మూలం ఇచ్చారు. సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు.

# జోర్దార్ ఎఫెక్ట్

# ఫేక్ సర్టిఫికెట్లతో కొలువులు

- 35 మంది జూనియర్ లెక్చరర్లపై వేటు
- నకిలీ విద్యార్హత పత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు గుర్తింపు
- సర్వీసు నుంచి టర్మినేట్ చేస్తూ ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాలు

**హైదరాబాద్,(జోర్దార్)** నకిలీ పీజీ సర్టిఫికెట్లతో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు పొందిన 35 మందిపై ఇంటర్ బోర్డు కొరడా ఝుళిపించింది. నకిలీ విద్యార్హత పత్రాలను సమర్పించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉద్యోగాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు సంబంధిత జూనియర్ లెక్చరర్లను సర్వీసు నుంచి టర్మినేట్ చేస్తూ ఇంటర్ బోర్డు కమిషనర్ సోమవారం తాజాగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

ఉద్యోగ నియామకాల సమయంలో సమర్పించిన పీజీ విద్యార్హత ధ్రువపత్రాలపై అనుమానాలు రావడంతో అధికారులు వాటి ప్రామాణికతను పరిశీలించారు. విచారణలో సర్టిఫికెట్లు నకిలీవిగా తేలిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వ్యవహారంపై జోర్దార్లో వరుసగా వెలువడిన కథనాల నేపథ్యంలో అధికారులు స్పందించి చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే 35 మంది జూనియర్ లెక్చరర్లపై వేటు పడగా, ఈ వ్యవహారం ఇంతటితో ముగిసే అవకాశం లేదని తెలుస్తోంది. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? సర్టిఫికెట్ల జారీ, పరిశీలన ప్రక్రియలో ఎక్కడైనా అక్రమాలు జరిగాయా? అనే కోణాల్లో అధికారులు మరింత లోతుగా విచారణ చేపట్టే అవకాశం ఉంది. విచారణ పూర్తయితే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని విద్యాశాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పట్టపగలే ఇంట్లో చోరీ..

## బైక్ వదిలి పరార్



**జోగులాంబ గద్వాల, జోర్దార్ ప్రతినిధి:** ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో సోమవారం పట్టపగలే చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తంబాళి నాగరాజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దొంగ ఇంట్లోకి చొరబడి సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.90 వేల నగదును అపహరించినట్లు సమాచారం.చోరీ జరుగుతున్న సమయంలో స్థానికులు రావడాన్ని గమనించిన దొంగ అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న బైక్ను ఇంటి ముందే వదిలి వెళ్లినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆధారాలను సేకరించి దర్యాప్తు చేపట్టారు.దొంగ వదిలి వెళ్లిన బైక్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
మంగళవారం,
అక్టోబర్ 06 2026


# విద్యా ప్రగతి లో ఆదిలాబాద్ అధోగతి

- డీఈఓ. మాధవికిషోకాజ్ నోటీసులు
- ర్యాంకింగ్‌లో 30వ స్థానం - జిల్లా విద్యావ్యవస్థపై ఉన్నతాధికారుల సీరియస్ యాక్షన్

**(హైదరాబాద్ /అదిలాబాద్/ జోర్దార్ ప్రతినిధి)**

**ఒకరు కాదు.. ఇద్దరు ఉన్నతాధికారుల నుంచి నోటీసులు**

ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) పనితీరుపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగి తారాణా, జిల్లా కలెక్టర్ రాజర్షిషా వేర్వేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం జిల్లా విద్యా వర్గాల్లో కలకలం రేపుతోంది.

**ఎందుకీ చర్య? అన్ని రంగాల్లో వైఫల్యమే కారణం**

- అభ్యసన సామర్థ్యాల్లో పతనం
- ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరులో నిర్లక్ష్యం
- అభివృద్ధి పనుల్లో జాప్యం
- మొత్తం విద్యాశాఖ పనితీరులో జిల్లా రాష్ట్రంలోనే వెనుకబడటం

ఈ అంశాలపై ఉన్నతాధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు గల కారణాలపై వివరణ ఇవ్వాలని డీఈఓను ఆదేశించారు.

**ర్యాంకింగ్‌లే సాక్ష్యం**

సెప్టెంబర్ నెలకు సంబంధించి విడుదలైన రాష్ట్ర ర్యాంకింగ్‌లో ఆదిలాబాద్ జిల్లా లి30వ స్థానంలో నిలిచింది. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకింగ్‌లోనూ ఇదే పరిస్థితి. అంటే ఇది తాత్కాలిక వైఫల్యం కాదు, వ్యవస్థాగత నిర్లక్ష్యానికి నిదర్శనం.

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కేవలం ఫైళ్లకు, నివేదికలకు పరిమితమైందా?

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎందుకు లోపించింది? ఉపాధ్యాయులను జవాబుదారీ చేయడంలో వైఫల్యం ఎవరిది? విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఈ నిర్లక్ష్యానికి బాధ్యత వహించేదెవరు?

ఇప్పటికైనా డీఈఓ కార్యాలయం మేల్కొని, పాఠశాలలను సందర్శించి, హాజరు, బోధనా ప్రమాణాలను గాడిలో పెట్టకపోతే జిల్లా మరింత దిగజారే ప్రమాదం ఉంది.

నోటీసులకే పరిమితం కాకుండా, పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన మాధవి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దీర్ఘకాలిక సెలవులో వెళ్లి ఆదిలాబాద్ ఇన్చార్జి డివో కొనసాగుతూ అట్టర్ ప్లాప్ జిల్లాగా మార్చారు

# ప్రజావాణిలో పెట్రోల్ పోసుకున్న ఘటనపై

# పిటిషనర్ వాగ్మూలం

- సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది.. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**ప్రజావాణి కార్యక్రమంలో పిటిషన్ సమర్పించిన దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన గట్ల సురేందర్, తండ్రి మంకయ్య, సోమవారం ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న ఘటన చోటుచేసుకుంది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిటిషనర్‌తో మాట్లాడి వివరాలను తెలుసుకుని, ఆయన నుంచి స్వయంగా వాగ్మూలాన్ని నమోదు చేయించారు.

గట్ల సురేందర్ తన సమస్యకు సంబంధించి 06.07.2026న ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు.

దీనిపై జిల్లా కలెక్టర్ 22.08.2026న జిల్లా కలెక్టరేట్‌లో విచారణ (హియరింగ్) నిర్వహించారు. ఈ విచారణకు పిటిషనర్ తమ్ముడు గట్ల రాజు హాజరయ్యారు.

విచారణ సందర్భంగా సంబంధిత అంశంపై నర్సంపేట సివిల్ జడ్జి కోర్టులో కేసు నంబర్ 199/224 పెండింగ్‌లో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని 30.09.2026న ఎండార్స్‌మెంట్ ద్వారా పిటిషనర్‌కు తెలియజేశారు.

అయినప్పటికీ, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గట్ల సురేందర్ ఆవేదనకు గురై పెట్రోల్ పోసుకున్నాడు. అనంతరం తన చర్య పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పొరపాటును ఇకపై పునరావృతం చేయనని, తనను దయతో క్షమించాలని కోరుతూ స్వయంగా వాగ్మూలం రాసి జిల్లా అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, “సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. సమస్యకు సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడే వరకు సంయమనం పాటించాలి” అని సూచించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్రయించాలని, ఆవేశంలో ఎలాంటి ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు.

# కమిషనర్ ఉత్తర్వులనే బుట్టదాఖలు చేశారా?

## కరీంనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచార కమిషన్ షాక్

**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)**అక్టోబర్ 12న విచారణకు హాజరు కావాలని ఆదేశం - అక్రమ నిర్మాణంపై పోరు పతాక స్థాయికి

**అసలు వ్యవహారం ఏమిటి?**

కరీంనగర్ నగరంలోని సప్తగిరి కాలనీలో జరుగుతున్న అక్రమ ఇంటి నిర్మాణంపై నగరపాలక కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు నం. +1/307/2024, తేది 28/03/2025 అమలు కాలేదనే ఆరోపణ ఇప్పుడు రాష్ట్ర సమాచార కమిషన్ ముందుకు చేరింది.

ఈ ఉత్తర్వులను ఎందుకు అమలు చేయలేదని, దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకున్న చర్యలేమిటని జావిద్ హుస్సేన్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు.

**అసంపూర్తి సమాచారంతో అసంతృప్తి**

ద్వారా అధికారులు ఇచ్చిన సమాచారం అసంపూర్ణంగా, సంతృప్తికరంగా లేకపోవడంతో జావిద్ హుస్సేన్ సెక్షన్ 19(3) కింద రాష్ట్ర సమాచార కమిషన్ కు రెండో అప్పీలు దాఖలు చేశారు.

**కమిషన్ కదిలింది - నోటీసులు జారీ**

అప్పీలును స్వీకరించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అప్పీల్ నం. 13119/2025 ద్వారా ఇరువర్గాలకు నోటీసులు జారీ చేశారు.

తేది 12 అక్టోబర్ 2026, మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాన కమిషనర్ చాంబర్ ముందు ప్రత్యక్ష విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అవసరమైన వారికి వర్చువల్ విచారణ అవకాశం కూడా కల్పించారు.

**కమిషన్ కీలక ఆదేశాలు**

**విచారణకు హాజరయ్యే ప్రతివాది అధికారులు:**

- దరఖాస్తులోని ప్రతి పాయింట్ వారీగా తీసుకున్న చర్యల వివరాలు,
- అప్పీలుదారుకు అందించిన సమాచార కాపీలు,
- రెండో అప్పీలుపై పాయింట్ వారీ కౌంటర్

**తప్పనిసరిగా సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది.**

కమిషనర్ స్థాయి ఉత్తర్వులే అమలు కాకపోవడం, ఆపె కింద కూడా సరైన సమాచారం ఇవ్వకపోవడం పట్టణ ప్రణాళిక విభాగం పనితీరుపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. అక్రమ నిర్మాణాల పట్ల అధికారుల ఉదాసీనత వెనుక ప్రయోజనాలు ఉన్నాయా? అనే ప్రశ్న స్థానికంగా వినిపిస్తోంది.

అక్టోబర్ 12 విచారణలో అధికారులు సంతృప్తికర సమాధానం ఇవ్వకపోతే జరిమానా, క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసే అవకాశం ఉంది.ఇది కరీంనగర్ మున్సిపల్ యంత్రాంగానికి హెచ్చరిక లాంటిది.

అక్రమాలపై ఉత్తర్వులు ఇచ్చి వదిలేయడం కాదు, అమలు చేయించడమే అసలైన పాలన అని ఈ కేసు మరోసారి గుర్తు చేస్తోంది.

# ప్రజావాణి దరఖాస్తులు

## త్వరితగతిన పరిష్కరించాలి






- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

**సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 248**

దరఖాస్తులు వచ్చాయని, వాటిలో రెవెన్యూ శాఖకు 90, జీడబ్ల్యూఎంసీకి 61, హౌసింగ్ శాఖకు 13, డీఆర్డీవో 24, రాగా ఇతర శాఖలకు సంబంధించిన 48 దరఖాస్తులు వచ్చాయి.

అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేసి, సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డిఆర్డిఓ శాఖల పరిధిలో అధికంగా దరఖాస్తు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యలపై వచ్చే పిటిషనర్లు సంయమనం పాటించాలని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, దేనికైనా సమయం వచ్చే వరకు వేచి ఉండాలని ఆవేశాలతో అర్థాలకు కారణాలు కావద్దని పిటిషన్లకు జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డియార్వో విజయలక్ష్మి , జడ్పీ సీఈవో వసంత, డీఎంహెచ్‌వో డా. రాజిరెడ్డి,కలెక్టరేట్ సూపరిడెంట్ విశ్వప్రసాద్, హౌసింగ్ డి ఇ విష్ణు వర్ధన్ రెడ్డి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గురుదక్షిణ అంటే ఇది

# వీడ్కోలులో చరిత్ర సృష్టించిన గురువు

- శిష్యుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గురువు - ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక కథనం






**గురువే మార్గదర్శి**

విద్య మనిషి జీవనాన్ని, సమాజ గమనాన్ని మారుస్తుంది. అలాంటి విద్యను అందించే గురువు స్థానం ఎప్పటికీ పవిత్రమైనదే. సాంకేతికత ఎంత పెరిగినా, కృత్రిమ మేధ విస్తరించినా తరగతి గదిలో ప్రత్యక్షంగా బోధించే ఉపాధ్యాయుని ప్రాధాన్యం తగ్గలేదు. నిబద్ధతతో, అంకితభావంతో పిల్లల కోసం సర్వం అర్పించే గురువులు నేటికీ అక్కడక్కడా కనిపిస్తూనే ఉన్నారు. అలాంటి గొప్ప గురువులందరికీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వినమ్ర శుభాకాంక్షలు.

**కరీంనగర్ డైట్ ముద్దుబిడ్డ - మహేశ్వర్ రెడ్డి**

కరీంనగర్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) ఎందరో ఉపాధ్యాయులను తీర్చిదిద్దిన కర్మాగారంగా ఎన్నో ఏళ్లుగా వెలుగొందుతోంది. ఆ ఖ్యాతిని ఇనుమడింపజేసిన వారిలో ఇంగ్లీష్ ఉపన్యాసకుడు మహేశ్వర్ రెడ్డి ప్రత్యేకం. ఇటీవల ఆయన పదవీ విరమణ పొందిన సందర్భం నాటి సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తిని గుర్తు చేసింది.

సుమారు 12 ఏళ్లుగా ఫారిన్ సర్వీసులో జూనియ విభాగంలో ట్యూటర్ గా పనిచేసిన ఆయనకు ఇంగ్లీష్ అంటే, ముఖ్యంగా పేద, వెనుకబడిన విద్యార్థులంటే అపారమైన ప్రేమ. విద్యతోనే ప్రగతి సాధించాలని కలలు కనే పిల్లల కోసం తపించే అరుదైన అధ్యాపకుడు.

**డైట్ పిల్లలే తన పిల్లలు**

కుమారుడు చిన్న వయసులోనే ఉద్యోగం పొందడంతో కుటుంబ బాధ్యత తీరిన మహేశ్వర్ రెడ్డి, డైట్ విద్యార్థులనే తన పిల్లలుగా దత్తత తీసుకున్నారు. వారిలో మానవత్వం, సంస్కారం, జ్ఞానం, విలువలు, పౌర బాధ్యత పెంపొందించడాన్ని మహాయజ్ఞంగా చేపట్టారు.

వృత్తిని ప్రేమించి వచ్చే పిల్లలకు సరైన వసతి, భోజనం కల్పించాలనే ఆలోచనతో తన పరిధి దాటి స్టూడెంట్ మెయింటెనెన్స్ హాస్టల్ కు రూపకల్పన చేశారు. పచ్చదనం, పరిశుభ్రత, కూరగాయల సాగు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్లాస్టిక్ రహిత వాతావరణం, స్పోకెన్ ఇంగ్లీష్, మంచి దస్తూరి, మర్యాదపూర్వక పలకరింపు వంటి అలవాట్లను తోటమాలిలా పెంచారు.

**బెల్ అండ్ బిల్ కు భిన్నంగా...**

ఉద్యోగం అంటే గంట కొట్టడం, జీతం తీసుకోవడం అనే ధోరణి నడుస్తున్న ఈ రోజుల్లో ఆయన తన సొంత డబ్బుతో పుస్తకాలు, సౌకర్యాలు సమకూర్చేవారు. వీలైనంత సమయం డైట్ లోనే గడుపుతూ ఇంగ్లీష్ లో ప్రాథమిక భావనలు, సంభాషణ నైపుణ్యాలు నేర్పేవారు. వేసవి సెలవుల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహించడాన్ని సంస్కృతిగా మార్చారు.

పెద్దలు కనిపిస్తే రెండు చేతులు జోడించి నమస్కరించడం, వంట, తోటపని నేర్చుకోవడం, యోగా, డ్రాయింగ్, ఉపన్యాసం, కంప్యూటర్ శిక్షణ – అన్నింటిలో తానే ముందుండి నడిపించేవారు. తోటి సిబ్బంది సహకరించకపోయినా, అడ్డంకులు ఎదురైనా చిరునవ్వుతో తన పని తాను చేసుకుంటూ పోయేవారు.

**వీడ్కోలులో చరిత్ర - అసలైన గురుదక్షిణ**

ఆయన వీడ్కోలు కార్యక్రమానికి రాజజు=ు డైరెక్టర్ స్వయంగా రావడం విశేషం. సుమారు 12 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమ్ చేశారు.

విద్యార్థులంతా విరాళాలు వేసుకుని సుమారు 12 లక్షల విలువైన టాటా ఎలక్ట్రిక్ కారు బహూకరించారు. కారు వరకు ఆయనను చేతులపై మోసుకు వెళ్లడం నాటి సర్వేపల్లి సంఘటనను గుర్తుకు తెచ్చింది.

ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

డైట్ ప్రిన్సిపాల్ సైతం ఆయన స్ఫూర్తితో “గురు మహేశ్వరం” పేరుతో శతకం రాసి ఆ సందర్భంలో ఆవిష్కరించారు.

**నేటి తరానికి స్ఫూర్తి**

నిబద్ధత కలిగిన గురువులు ఇంకా ఉన్నారని, గురుదక్షిణ చెల్లించే ఏకలవ్య శిష్యులు నేటికీ ఉన్నారని ఈ సంఘటన నిరూపించింది. మహేశ్వర్ రెడ్డిలోని గుణాల్లో కొన్నైనా నేటి ఉపాధ్యాయులు అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది.

# హమాలీలకు రూ.2 లక్షల ప్రమాద బీమా




**వికారాబాద్,(జోర్దార్ పేపర్ ప్రతినిధి)** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల ప్రమాద బీమాతో పాటు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ హామీ ఇచ్చారు. మార్కెట్‌లో కొనుగోలుదారులు, హమాలీలు రైతులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, హమాలీల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీఐసీఐ బ్యాంకులో 150 ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళా




**కాజీపేట,జోర్దార్ ప్రతినిధి:**హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐసీఐసీఐ బ్యాంకులో 150 ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఐటీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియ అక్టోబర్ 8న ఉదయం 10.30 గంటలకు హనుమకొండలోని డీఆర్‌డీఏ కార్యాలయం, ఎస్1, ఐడీఓసీ,సుబేదారి వద్ద జరుగుతుందని పేర్కొన్నారు.ఐసీఐసీఐ బ్యాంకులో రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు 2022 నుంచి 2026 వరకు డిగ్రీ పూర్తి చేసిన, 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.26,000 వరకు వేతనం, సంవత్సరానికి సుమారు రూ.3.12 లక్షల ప్యాకేజీ లభించనుందని, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు.ఎంపికైన అభ్యర్థులకు 15 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ముందుగా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించి, అనంతరం ఎన్ఐఐటీ ప్యానెల్ ద్వారా ఇంటర్వ్యూ,చివరగా ఐసీఐసీఐ బ్యాంకు అధికారుల ఫైనల్ ఇంటర్వ్యూ ఉంటుందని అధికారులు వెల్లడించారు.

అర్హత కలిగిన హనుమకొండ జిల్లా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత తమ రెజ్యూమ్‌తో అక్టోబర్ 8న ఉదయం 10.30 గంటలకు డీఆర్‌డీఏ కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు.

మరిన్ని వివరాల కోసం 8801525396 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# మచాన్‌పల్లి శివారులో గంజాయి పట్టివేత
## ముగ్గురు అదుపులో

- 57 గ్రాముల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అదుపులో




**చేవెళ్ల జోర్దార్ ప్రతినిధి న్యూస్:**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో గంజాయి వ్యవహారం కలకలం రేపింది. మచాన్‌పల్లి గ్రామ శివారులో విశ్వసనీయ సమాచారం మేరకు షాబాద్ పోలీసులు సోమవారం దాడి నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 57 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. అదుపులోకి తీసుకున్న వారిని షాని కుమన్ గోండ్ (21), బ్రిజేంద్ర విశ్వకర్మ (21), సంజు కుమార్ కశ్యప్ (17)గా గుర్తించారు. వీరు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని, ప్రస్తుతం షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు**

స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు చట్టపరమైన విధానాల ప్రకారం సీజ్ చేశారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం--1985లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది?**

ముగ్గురి వద్దకు గంజాయి ఎక్కడి నుంచి చేరింది? దీని వెనుక మరెవరైనా ఉన్నారా? గంజాయి సరఫరాలో ఇంకెవరైనా ప్రమేయం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన తదుపరి చర్యలను చట్టప్రకారం చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొండపాకలో ఇసుక అక్రమ తరలింపునకు చెక్



- ట్రాక్టర్ల రాకపోకలకు మార్గంలో కందకం.. పోలీసుల చర్యలు
- ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ ఆవుల తిరుపతి

**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**వీణవంక మండలం కొండపాక గ్రామ పరిధిలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. విషయం తెలుసుకున్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వాగు పరిసరాలను పరిశీలించారు. ఇసుకను ట్రాక్టర్లలో తరలించేందుకు కొందరు వినియోగిస్తున్న రహదారిని గుర్తించిన పోలీసులు, జేసీబీ సాయంతో అక్కడ కందకం తవ్వించారు. దీంతో వాగు వైపు ట్రాక్టర్లు వెళ్లకుండా మార్గాన్ని మూసివేశారు. పోలీసుల చర్యలతో కొండపాక వాగు నుంచి సాగుతున్న ఇసుక అక్రమ తరలింపునకు అడ్డుకట్ట పడింది.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన అడ్డంకులను తొలగించి లేదా ఉల్లంఘించి ఇసుక రవాణాకు ప్రయత్నిస్తే ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు.

వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకునేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

# దుద్దెనపల్లి--మొగిలిపాలెం రహదారి పనుల పరిశీలన

**సైదాపూర్,(జోర్దార్ ప్రతినిధి)**

సైదాపూర్ మండల ంలోని దుద్దెనపల్లి నుంచి మొగిలిపాలెం వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా సోమవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉడిగే విజయతో కలిసి ఎస్ఈ, డీఈ అధికారులు వంతెనలు నిర్మించాల్సిన ప్రదేశాలను పరిశీలించి, రహదారి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు.

రహదారి నిర్మాణం, వంతెనల పనులకు సంబంధించి అవసరమైన చర్యలపై అధికారులు వివరాలు సేకరించారు.



# ప్రమోషన్లు 21,906.. రిటైర్మెంట్లు 12,829!

- మూడేళ్లలో 34,735 మంది ఉపాధ్యాయుల పదవీ మార్పులు
- కొత్త నియామకాలకు భారీ అవకాశం.. ఖాళీలను భర్తీ చేయాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న డీఎడ్, బీఎడ్ అభ్యర్థులకు భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మార్గం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం పేర్కొంది. 2024 నుంచి 2026 వరకు ఉపాధ్యాయుల ప్రమోషన్లు, రిటైర్మెంట్లను కలిపి పరిశీలిస్తే మొత్తం 34,735 మేరకు పదవీ మార్పులు, ఉద్యోగ విరమణలు చోటు చేసుకున్నాయని సంఘం వెల్లడించింది.

**2024లో రెండు విడతల్లో ప్రమోషన్లు**

2024లో ఉపాధ్యాయులకు రెండు విడతల్లో పదోన్నతులు కల్పించినట్లు సంఘం తెలిపింది. తొలి విడతలో 17,072 మంది ఎస్జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందగా, 1,870 మంది స్కూల్ అసిస్టెంట్లు గ్రేడ్ హెడ్‌మాస్టర్లుగా ప్రమోషన్ పొందారు.

రెండో విడతలో మరో 2,324 మంది ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. అదేవిధంగా 640 మంది ఎస్జీటీలకు ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్‌మాస్టర్లుగా ప్రమోషన్లు ఇచ్చినట్లు సంఘం వివరించింది.

దీంతో రెండు విడతల్లో కలిపి ఎస్జీటీ నుంచి ఎస్ఏకు 19,396, ఎస్ఏ నుంచి జీహెచ్ఎంకు 1,870, ఎస్జీటీ నుంచి ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్‌మాస్టర్‌కు 640 ప్రమోషన్లు జరిగినట్లు పేర్కొంది. మొత్తం 21,906 ప్రమోషన్ చర్యలు జరిగినట్లు సంఘం తెలిపింది.

**మూడేళ్లలో 12,829 మంది రిటైర్మెంట్**

మరోవైపు 2024 నుంచి 2026 వరకు ఉపాధ్యాయుల పదవీ విరమణలు కూడా భారీగా ఉన్నాయని సంఘం పేర్కొంది. 2024లో 3,514 మంది, 2025లో 4,250 మంది, 2026లో 5,065 మంది ఉపాధ్యాయులు రిటైర్ అయినట్లు తెలిపింది.

మూడేళ్లలో కలిపి 12,829 మంది ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసినట్లు సంఘం గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**34,735 సంఖ్యపై అభ్యర్థుల ఆశలు**

21,906 ప్రమోషన్లు ం 12,829 రిటైర్మెంట్లు = 34,735 అనే గణాంకాలను డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ప్రమోషన్లు, రిటైర్మెంట్ల కారణంగా ఏర్పడిన ఖాళీలను సమగ్రంగా లెక్కించి, వాటికి అనుగుణంగా కొత్త ఉపాధ్యాయ పోస్టులను గుర్తించాలని కోరింది.

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, డీఎడ్, బీఎడ్ అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు నియామకాల్లో అవకాశం కల్పించాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ఉపాధ్యాయుల పదోన్నతులు, పదవీ విరమణలతో ఏర్పడిన ఖాళీలను పరిగణనలోకి తీసుకుని కొత్త ఉపాధ్యాయ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేసింది.

# మానకొండూరు సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా

- సీఈఓగా స్వామిరెడ్డి బాధ్యతల స్వీకరణ.. ఘనంగా స్వాగతం

**(మానకొండూరు జోర్దార్ ప్రతినిధి)**మానకొండూరు సహకార సంఘం సీఈఓగా స్వామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు, రైతు సంఘాల నాయకులు, సొసైటీ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఈఓ స్వామిరెడ్డి మాట్లాడుతూ.. సొసైటీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకుల సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

ఇదిలా ఉండగా.. మానకొండూరు సహకార సంఘానికి సంబంధించి గతంలో వెలుగుచూసిన అవినీతి, అక్రమాల ఆరోపణలకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్వామిరెడ్డి స్పష్టం చేశారు. ఆయా వ్యవహారాలతో తనకు సంబంధం లేకపోయినప్పటికీ తన పేరును కొన్ని సందర్భాల్లో ప్రస్తావిస్తూ సమాచారం వెలువడటం బాధాకరంగా ఉందన్నారు.సొసైటీ ప్రయోజనాలు, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, అందరి సహకారంతో సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు.

# జోర్దార్ ఎఫెక్ట్




- 35 మంది ఫేక్ సర్టిఫికెట్లు సమర్పించిన జూనియర్ లెక్చరర్లను టర్నరీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డు

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న పలువురు జూనియర్ లెక్చరర్ల ధృవీకరణ పత్రాల ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి 35 మంది జూనియర్ లెక్చరర్ల పేర్లు, వారు పనిచేస్తున్న కళాశాలలు, బోధిస్తున్న సబ్జెక్టులతో కూడిన జాబితా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అయితే జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన ఆయా వ్యక్తులు నకిలీ ధృవీకరణ పత్రాలు సమర్పించారని తుది నిర్ధారణగా భావించలేమని, సంబంధిత విద్యాశాఖ అధికారికంగా ధృవీకరించాల్సిన అవసరం ఉంది.

వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం ఎస్. రవిందర్ (ఇంగ్లీష్--జి.జె.సి. ఖానాపూర్, నిర్మల్), తిరుపతి పయ్యవుల (మ్యాథ్స్--జి.జె.సి. చందుర్తి, రాజన్న సిరిసిల్ల), ఎం. శంకరయ్య (ఇంగ్లీష్--జి.జె.సి. ఎల్లంతకుంట, రాజన్న సిరిసిల్ల), ఎం. రమాకాంత్ (మెట్స్--జి.జె.సి. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్), జె. రవీందర్ రావు (ఇంగ్లీష్--జి.జె.సి. మక్లూర్, నిజామాబాద్), ఎస్. సుధాకర్ (ఇంగ్లీష్--జి.జె.సి. ధర్మారం, పెద్దపల్లి), ఎ. రాజు (సివిక్స్--జి.జె.సి. రుద్రంగి, రాజన్న సిరిసిల్ల), శ్రీనివాస్ పటూరి (ఇంగ్లీష్--జి.జె.సి. కోనరావుపేట, రాజన్న సిరిసిల్ల), వంగా శ్రీనివాస్ (ఫిజిక్స్--జి.జె.సి. ధర్మారం, పెద్దపల్లి), మోహన్ అష్రఫ్ హుస్సేన్ (ఈడసీటీ--జి.జె.సి. బాయ్స్, గజ్వేల్, సిద్దిపేట), ఎస్. కృష్ణ (ఇంగ్లీష్--జి.జె.సి. రుద్రంగి, రాజన్న సిరిసిల్ల), పరాశరాములు ల్యాగాల (మ్యాథ్స్--జి.జె.సి. చేర్యాల, సిద్దిపేట), ఎస్. రాజేందర్ (కెమిస్ట్రీ--జి.జె.సి. గోదావరిఖని, పెద్దపల్లి), జి. ప్రసాద్ (కెమిస్ట్రీ--జి.జె.సి. చిన్నకోడూరు, సిద్దిపేట), బి. లలిత (సి.టి.--జి.జె.సి. సూర్యాపేట), బి. సంతోష్ రెడ్డి (జువాలజీ--జి.జె.సి. కల్హేర్, సంగారెడ్డి), సి. రవిందర్ (సి.టి.--జి.జె.సి. ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి), సిహెచ్. సత్యనారాయణ (మ్యాథ్స్--జి.జె.సి. గర్ల, మహబూబాబాద్), సిహెచ్. నరేందర్ (బాటనీ--జి.జె.సి. నేరేడుచర్ల, సూర్యాపేట), జి. మమత (ఇంగ్లీష్--జి.జె.సి. కరీంనగర్), జె. మల్లేశం (కామర్స్--జి.జె.సి. జోగిపేట్, సంగారెడ్డి), కె. అనసూయ (బాటనీ--జి.జె.సి. దిల్వార్‌పూర్, నిర్మల్), కాసురి తిరుపతి (ఇంగ్లీష్--జి.జె.సి. జమ్మికుంట, కరీంనగర్), ఎస్.కె. చంద్ పాషా (హిందీ--జి.జె.సి. అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం), పి. రమాదేవి (సి.టి.--జి.జె.సి. తాండూరు, వికారాబాద్), పి. యకయ్య (ఫిజిక్స్--జి.జె.సి. పినపాక, భద్రాద్రి కొత్తగూడెం), న్యామ బాలమల్లు (ఇంగ్లీష్--జి.జె.సి. బీర్పూర్, జగిత్యాల), కృష్ణ గంటా (సివిక్స్--జి.జె.సి. మధిర, ఖమ్మం), ఎం. రత్న కుమారి (సి.టి.--జి.జె.సి. కోదాడ, సూర్యాపేట), ఖాజా జఫరుద్దీన్ (ఫిజిక్స్--జి.జె.సి. గర్ల్స్, నల్గొండ), రమేష్ బండారి (జువాలజీ--జి.జె.సి. కోనరావుపేట, రాజన్న సిరిసిల్ల), ఎస్.కె. రోషన్ బీ (హిందీ--జి.జె.సి. వైరా, ఖమ్మం), ఆర్. సరిత (ఎకనామిక్స్--జి.జె.సి. ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి), రాజబాబు బురా (ఇంగ్లీష్--జి.జె.సి. కాటారం, జయశంకర్ భూపాలపల్లి), పి. అశోక్ (సివిక్స్--జి.జె.సి. కౌటాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్) పేర్లు ఈ జాబితాలో ఉన్నట్లు పేర్కొంటున్నారు.

మరి కొందరు జూనియర్ లెక్చరులు కొందరు ప్రిన్సిపాల్‌లు కూడా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల ఉన్నట్లు ప్రభుత్వం దృష్టిలో ఉంది మరికొందరి బండారం త్వరలో బయటపడే అవకాశాలున్నాయి

# రూ.4 లక్షలు లంచం.. ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్..!

రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దాడుల్లో వరసగా అక్రమార్కులు పట్టుబడుతున్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలో డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న స్వర్ణకుమారి లక్ష రూపాయల లంచం తీసుకున్న ఘటన మరవకముందే టౌన్ ప్లానింగ్ అధికారిణి ఏసీబీ అధికారులకు పట్టుబడింది. జీహెచ్ఎంసీ గోల్కొండ జోన్‌లో పట్టణ ప్రణాళిక సూపర్‌వైజర్‌గా సేవలందిస్తున్న తులసీరాం సునీత రూ.4 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికింది.

అవినీతి నిరోధక శాఖ వరసగా జరుపుతున్న దాడుల్లో మరో ప్రభుత్వ అధికారిని పట్టుబడింది. జీహెచ్ఎంసీ గోల్కొండ జోన్‌లో పట్టణ ప్రణాళిక సూపర్‌వైజర్‌గా సేవలందిస్తున్న తులసీరాం సునీత రూ.4 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ అదేశాలను బేఖాతరు చేస్తూ.. భవన నిర్మాణదారుడికి అధికారికంగా లబ్ది చేకూర్చడం కోసం రూ.8 లక్షలు లంచం డిమాండ్ చేసింది సునీత.సోమవారం ఫిర్యాదు దారు నుంచి నాలుగు లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది.

# ఐ అండ్ పీఆర్ అదనపు డైరెక్టర్‌గా డీఎస్ జగన్‌కు ఘన సత్కారం

- జోర్దార్ మీడియా బృందం తరపున రావుల రాజేష్ అభినందనలు

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) అదనపు డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన డీఎస్ జగన్‌కు జోర్దార్ కుటుంబం రావుల రాజేశం అభినందనలు తెలిపారు.

సమాచార, పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ అనుభవంతో పాటు అంకితభావంతో పనిచేస్తున్న అధికారిగా డీఎస్ జగన్ గుర్తింపు పొందారని ఈ సందర్భంగా రావుల రాజేశం పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఐ అండ్ పీఆర్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వం–మీడియా మధ్య సమన్వయానికి అధికారులు వారధిగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

**మరింత సమర్థంగా సేవలందించాలి**

అదనపు డైరెక్టర్‌గా కొత్త బాధ్యతలు చేపట్టిన డీఎస్ జగన్ భవిష్యత్తులోనూ ప్రజలకు, పాత్రికేయులకు అందుబాటులో ఉంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని పారదర్శకంగా చేరవేయడంలో ఆయన సేవలు మరింత విస్తరించాలని కోరారు.

**బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తా**

ఈ సందర్భంగా డీఎస్ జగన్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఐ అండ్ పీఆర్ శాఖ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన పదోన్నతిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన జోర్దార్ కుటుంబానికి, రాహుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజలకు సమాచారం చేరవేయడంలో కీలక బాధ్యత**

ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ఐ అండ్ పీఆర్ శాఖది కీలక బాధ్యత అని రాహుల్ అన్నారు. మీడియా--ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలు, పాత్రికేయులకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.

# గీత వనాన్ని కాపాడండి..

- ప్రభుత్వ కార్యాలయాలు మరోచోట నిర్మించండి!
- సర్వే నంబర్ 451/2లో పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ ప్రతిపాదనపై గీత కార్మికుల అభ్యంతరం
- 300 కుటుంబాల జీవనోపాధికి ముప్పు.. శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల భక్తులకు ఇబ్బందులు తప్పవని ఆందోళన




**(ఇల్లందకుంట జోర్దార్ ప్రతినిధి)**ఇల్లందకుంట గ్రామంలోని సర్వే నంబర్ 451/2లో ఉన్న తాటి, ఈత వనాన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేటాయించవద్దని కోరుతూ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్మాణం కోసం ఈ స్థలాన్ని పరిశీలిస్తున్న నేపథ్యంలో గీత కార్మికులు తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలోని తాటి, ఈత వనంపై ఆధారపడి సుమారు 300 గీత కార్మిక కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ వనాన్ని తొలగించి ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే తమ కుటుంబాల జీవనోపాధి దెబ్బతిని రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అదే ప్రాంతానికి సమీపంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉండటంతో బ్రహ్మోత్సవాల సమయంలో పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఈ స్థలం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల అనంతరం కూడా కొంతకాలం భక్తులు వంటలు చేసుకుని భోజనం చేసేందుకు ఈ ప్రాంతాన్ని వినియోగించుకుంటారని తెలిపారు.

గీత వనం తొలగించి ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తే ఒకవైపు వందలాది కుటుంబాల జీవనోపాధి దెబ్బతినడంతో పాటు మరోవైపు దేవస్థానానికి వచ్చే భక్తులకు కూడా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేసి, తాటి--ఈత వనాన్ని, గీత కార్మికుల జీవనోపాధిని కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సంఘం ప్రతినిధులు వినతిపత్రంలో తమ

# కాకా జయంతి వేడుకలు హుజురాబాద్‌లో ఘనంగా జరిపారు



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ దివంగత సీనియర్ నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి వెంకటస్వామి అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్మికుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి, మండల అధ్యక్షుడు కే.కిరణ్, మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

మంగళవారం,
అక్టోబర్ 06 2026



# ఫిట్‌నెస్ లేక పక్కకు తప్పుకున్న పాండ్యా..



భారత క్రికెట్ జట్టులో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకవైపు ప్రధాన భారత జట్టు వెస్టిండీస్‌తో టీ-20 సిరీస్‌లో తలపడేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు ఇండియా-ఏ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా-ఏ జట్టుతో మూడు వన్డేల సిరీస్ ఆడేందుకు సమాయత్తమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్ అక్టోబర్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు బీసీసీఐ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలో బరిలోకి దిగుతున్న ఈ జట్టులో దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న ప్రతిభావంతులైన ఆటగాళ్లకు పెద్దపీట వేశారు. హార్దిక్ పాండ్యాకు నిరాశఈ వన్డే సిరీస్ కోసం ప్రకటించిన ఇండియా-ఏ జట్టులో స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా ఉండాల్సి ఉంది. అయితే గత కొంతకాలంగా గాయాలతో ఇబ్బందిపడుతున్న హార్దిక్ ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ సిరీస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నివేదిక ప్రకారం హార్దిక్ కోలుకోవడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండటం అనుమానంగా మారింది. హార్దిక్ స్థానంలో యువ ఆటగాడు సూర్యాంశ్ షెడ్గేను సెలక్టర్లు జట్టులోకి ఎంపిక చేశారు. పూర్తి షెడ్యూల్, వేదిక వివరాలుఆస్ట్రేలియా-ఏ జట్టు గత నెల సెప్టెంబర్ నుంచి భారత్‌లో పర్యటిస్తోంది. ఇప్పటికే ఇరు జట్ల మధ్య రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ముగిసింది. ఇందులో తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు ఘన విజయం సాధించగా, రెండో మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీని తర్వాత ఇప్పుడు అక్టోబర్ ఆరు నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. తొలి వన్డే అక్టోబర్ 6న జరగనుండగా, రెండో వన్డే అక్టోబర్ 9, మూడో వన్డే అక్టోబర్ 11న జరగనున్నాయి. ఈ మూడు మ్యాచ్‌లకు పుదుచ్చేరిలోని సీఏపీఎస్ మైదానం వేదికగా నిలవనుంది. ఇండియా-ఏ వన్డే జట్టు వివరాలుఈ సిరీస్ కోసం బీసీసీఐ పటిష్టమైన జట్టును ప్రకటించింది. జట్టులో రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, నమన్ ధీర్, నిషాంత్ సింధూ, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, విప్రజ్ నిగమ్, కుమార్ కుషాంగ్, యశ్ ఠాకూర్, గుర్జపనీత్ సింగ్, సూర్యాంశ్ షెడ్గే ఉన్నారు.

# వైభవ్ సూర్యవంశీకి షాక్..




భారత్-వెస్టిండీస్ మధ్య ఐదు టీ20ల సిరీస్ అక్టోబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లక్నోలోని భారత్ రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియంలో రాత్రి 7 గంటలకు మొదలవుతుంది. ఈ నేపథ్యంలో మాజీ భారత బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా తనకు నచ్చిన టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించాడు. పుజారా ఎంపికలో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కలేదు. ఏషియన్ గేమ్స్‌లో భారత జట్టుకు వైభవ్ సూర్యవంశీ ఓపెనర్‌గా ఆడాడు. శ్రీలంకతో సెమీఫైనల్‌లో 21 బంతుల్లో 38 పరుగులతో ఆకట్టుకున్నాడు. పాకిస్థాన్‌తో గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో 9 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఏషియన్ గేమ్స్‌లో భారత్ వరుసగా రెండో పురుషుల క్రికెట్ గోల్డ్ మెడల్ సాధించింది. అయినా తొలి టీ20కి పుజారా మరో కాంబినేషన్‌ను ఎంచుకున్నాడు. వైభవ్ స్థానంలో నితీశ్ కుమార్ రెడ్డిని తీసుకున్నాడు. నితీశ్ బ్యాటింగ్‌తో పాటు పేస్ బౌలింగ్ చేయగలగడం పుజారా ఎంపికలో కీలకంగా కనిపిస్తోంది. సంజూ-అభిషేక్ ఓపెనర్లుపుజారా అంచనా ప్రకారం అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారు. మూడో స్థానంలో ఇషాన్ కిషన్‌కు అవకాశం ఇచ్చాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఐదో స్థానంలో తిలక్ వర్మ ఉంటారు. ఆరో స్థానంలో శివమ్ దూబే, ఏడో స్థానంలో నితీశ్ కుమార్ రెడ్డి ఉంటారు. ఏషియన్ గేమ్స్ ఫైనల్‌లో తిలక్ వర్మ కీలక బ్యాటింగ్ ప్రదర్శన ఇచ్చిన నేపథ్యంలో అతడికి మిడిలార్డర్‌లో మంచి బాధ్యత దక్కే అవకాశం ఉంది. బౌలింగ్‌లో అక్షర్, కుల్దీప్పుజారా టీమ్‌లో అక్షర్ పటేల్ ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. అతడి తర్వాత కుల్దీప్ యాదవ్ స్పిన్నర్‌గా వస్తాడు. ప్రిన్స్ యాదవ్, అర్షదీప్ సింగ్ పేస్ బాధ్యతలు తీసుకుంటారని పుజారా భావించాడు. అధికారిక ౨20× స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉండగా అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, తిలక్ వర్మ,

# వెస్టిండీస్ సిరీస్ గెలిచినా ఆనందం లేదు.




: భారత్-వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1తో గెలుచుకుంది. కానీ చివరి మ్యాచ్‌లో వచ్చిన ఓటమి భారత జట్టు లోపాలను బయటపెట్టింది. ముఖ్యంగా బౌలింగ్‌లో చివరి ఓవర్ల ప్రణాళిక, ఫీల్డింగ్ విషయంలో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్వయంగా చెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఈ లోపాలను సరిచేసుకోవడం చాలా ముఖ్యమని గిల్ అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల్లో భారత బ్యాటింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇచ్చింది. కానీ బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాత్రం కొన్ని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా చివరి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్ భారీ స్కోర్లు చేసింది. గువాహటిలో 405 పరుగులు చేసిన కరీబియన్ జట్టు.. మూడో వన్డేలో 352 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించి ంది. దీంతో భారత బౌలింగ్‌పై ప్రశ్నలు మొదలయ్యాయి. మూడో వన్డే తర్వాత గిల్ మాట్లాడుతూ.. చివరి ఓవర్లలో దాడి చేయాలా, ప్రొటెక్టివ్ గా బౌలింగ్ చేయాలా అన్న విషయంలో కొన్ని సందర్భాల్లో స్పష్టత లేకపోయిందని చెప్పాడు. ప్రత్యర్థి జట్టు ఐదు లేదా ఆరు వికెట్లు కోల్పోయినప్పుడు ఫీల్డ్ ఎలా సెట్ చేయాలన్న విషయంలో కూడా మరింత స్పష్టమైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నాడు. ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీలో ఇలాంటి చిన్న తప్పులు కూడా మ్యాచ్ ఫలితాన్ని మార్చే అవకాశం ఉంది. భారత జట్టు ఫీల్డింగ్ కూడా ఆశించిన స్థాయిలో లేదని గిల్ స్పష్టం చేశాడు. సిరీస్‌లో పలుమార్లు క్యాచ్‌లు జారవిడిచిన భారత ఆటగాళ్లు ప్రత్యర్థికి అదనపు అవకాశాలు ఇచ్చారు. గిల్ చెప్పిన లెక్కల ప్రకారం సిరీస్ మొత్తంలో సుమారు ఆరు నుంచి ఏడు క్యాచ్‌లు చేజారాయి. ప్రపంచకప్‌కు వెళ్లే ముందు ఫీల్డింగ్‌ను అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భారత కెప్టెన్ పేర్కొన్నాడు. న్యూచండీగఢ్‌లో జరిగిన మూడో వన్డేలో భారత్ మొదట బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ అజేయంగా 129 పరుగులు చేయగా.. రోహిత్ శర్మ 92 పరుగులతో రాణించాడు. 352 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతమైన అజేయ 162 పరుగులతో విజయాన్ని అందించాడు. 48.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. వన్డేల్లో వెస్టిండీస్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన ఛేజ్‌గా నిలిచింది.. వెస్టిండీస్ సిరీస్‌లో భారత్ పలువురు యంగ్ ప్లేయర్లకు అవకాశాలు ఇచ్చింది. జస్ప్రీత్ బుమ్రా ఏషియన్ గేమ్స్‌లో

# ప్రైవేట్ బ్యాంకులు 5 రోజుల పనిదినాలు స్వచ్ఛంధంగా అమలు చేయవచ్చా..?




బ్యాంకు ఉద్యోగుల ఐదు రోజుల పని దినాల డిమాండ్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇటీవల సమ్మెను వాయిదా వేసుకున్నప్పటికీ.. వారి ప్రధాన డిమాండ్‌లలో ఐదు రోజుల పనిదినాల అమలు కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకుల్లో ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒక సర్వే ప్రకారం, 82.2 శాతం మంది బ్యాంకు ఉద్యోగులు అధిక పనిభారంతో సతమతమవుతున్నారు. ఉదయం బ్యాంకులు తెరిచినప్పటి నుంచి కస్టమర్లను డీల్ చేయడంతో పాటు, బ్యాక్ ఎండ్ వర్క్, టార్గెట్లు, కరెన్సీ లెక్కలు చూసుకోవడంలో రోజంతా గడిచిపోతుంది. చాలామంది రాత్రి తొమ్మిది, పది గంటల వరకు కూడా పని చేయాల్సి వస్తుంది. గత పదేళ్లలో డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు గణనీయంగా పెరగడం, ఏటీఎంలు అందుబాటులోకి రావడంతో ఖాతాదారులు శాఖలకు రావడం తగ్గింది. అయినప్పటికీ బ్యాంకు ఉద్యోగుల పనిభారం తగ్గడం లేదు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ వంటి సంస్థలు ఇప్పటికే ఐదు రోజుల పని విధానాన్ని పాటిస్తున్నాయి. ఇదే విధానాన్ని బ్యాంకింగ్ రంగంలోనూ అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. బ్యాంకుల దైనందిన నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు ఉద్యోగుల మానసిక ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ డిమాండ్‌పై కేంద్రం సానుకూలంగా ఉన్నప్పటికీ.. అమలు చేయడంలో జాప్యం చేస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అమలు చేయడం గురించి సంగతి అలా ఉంచితే.. ప్రైవేట్ రంగ బ్యాంకులుతమ విచక్షణ మేరకు 5 రోజుల పని వారాన్ని అమలు చేయవచ్చా? అనే ప్రశ్న తలెత్తుతుంది. ఒకవేళ అన్ని శనివారాలు బ్యాంకులను మూసి వేయాలనుకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నుండి అనుమతి అవసరమా? అనే సందేహం చాలామందిలో ఉంది. అయితే ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. ఖచ్చితంగా ప్రైవేట్ బ్యాంక్ అనుమతి తీసుకోవాలి. ఆర్బీఐ అనుమతి ఇస్తేనే ప్రైవేట్ బ్యాంక్ అయినా సెలవు ప్రకటించడం కుదరుతుంది. ప్రైవేట్ బ్యాంకు స్వచ్ఛందంగా 5 రోజుల పనివారాన్ని ప్రవేశపెట్టి ఆర్‌బిఐ, ప్రభుత్వ నిబంధనల ప్రకారంస్పష్టమైన అనుమతి అవసరం. అనుమతి తీసుకోకుండా అమలు చేయడం కుదరదు. గత పదేళ్లలో బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ మార్పులు భారీగా వచ్చాయి. మనదేశంలో 2025 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో డిజిటల్ చెల్లింపుల వాటా ఏకంగా 99.8 శాతానికి చేరింది. 2026 ఆగస్టు నెలలో యూపీఐ లావాదేవీలు 24.51 బిలియన్ల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఏటీఎంలు, క్యాష్ రీసైక్లర్ మిషన్లు అందుబాటులోకి రావడంతో నగదు జమ చేయడం, తీసుకోవడం సులువైంది. ఈ యంత్రాలు దొంగనోట్లను గుర్తించడంతో పాటు నగదు పంపిణీని కూడా సురక్షితంగా చేస్తాయి. ఖాతాదారులు చిన్నచిన్న పనుల

# రూ.20 వేలలోపే పెట్టుబడి.. ఇంటి నుంచే 5 బిజినెస్‌లు..



బిజినెస్ ప్రారంభించాలంటే లక్షల రూపాయలు అవసరమని చాలామంది భావిస్తారు. కానీ తక్కువ పెట్టుబడితో కూడా కొన్ని చిన్న వ్యాపారాలను ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, ఫుడ్, గిఫ్టింగ్, రీసెల్లింగ్ వంటి రంగాల్లో తక్కువ పెట్టుబడితో అవకాశాలు ఉన్నాయి. రూ.10 వేల నుంచి రూ.20 వేల బడ్జెట్‌తో ప్రారంభించగల ఐదు బిజినెస్ ఐడియాలు ఇవి.1. కస్టమైజ్డ్ గిఫ్టింగ్, ప్రింటింగ్ బిజినెస్

బర్త్‌డేలు, వివాహాలు, యానివర్సరీలు, పండుగలు, కార్పొరేట్ ఈవెంట్స్ సందర్భంగా కస్టమైజ్డ్ గిఫ్ట్‌కు డిమాండ్ ఉంటుంది. మగ్స్, టీ-షర్ట్స్, కుషన్స్, కీచైన్లు వంటి వస్తువులపై పేర్లు, ఫొటోలు లేదా ప్రత్యేక సందేశాలను ప్రింట్ చేసి విక్రయించవచ్చు. ఈ బిజినెస్‌ను ప్రారంభించడానికి సుమారు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడి అవసరం కావచ్చు. ఉదాహరణకు రూ.80-100 వరకు తయారీ ఖర్చయ్యే కస్టమైజ్డ్ మగ్‌ను మార్కెట్‌లో రూ.250-350 వరకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే వాస్తవ లాభం ముడిసరుకు, మార్కెటింగ్, ఆర్డర్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. ఉద్యోగులు, విద్యార్థులు, బిజీగా ఉండే కుటుంబాల్లో ఇంటి వంటలకు డిమాండ్ ఉంటుంది. అందుకే ఇంటి నుంచే రెడీ-టు-కుక్ లేదా ఫ్రోజెన్ ఫుడ్ తయారు చేసి విక్రయించే అవకాశం ఉంది. పరాటా బేస్, థేప్లా, అల్లం-వెల్లుల్లి పేస్ట్, సమోసాలు, కబాబ్‌లు, ఇంట్లో తయారు చేసిన మసాలాలు వంటి ఉత్పత్తులను తయారు చేయవచ్చు. ప్రారంభ పెట్టుబడి సుమారు రూ.8 వేల నుంచి రూ.15 వేల వరకు ఉండవచ్చని కథనం పేర్కొంటోంది. ప్యాకేజింగ్, సీలింగ్ మెషిన్, ముడి పదార్థాలు వంటి వాటికి ఖర్చు అవుతుంది. ముందుగా 20-30 మంది రెగ్యులర్ కస్టమర్లను సంపాదించుకోవడం ద్వారా వ్యాపారాన్ని క్రమంగా పెంచుకోవచ్చు.

గమనిక: ఆహార వ్యాపారం ప్రారంభించేటప్పుడు స్థానిక నిబంధనలు, అవసరమైన లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

# ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారికి బిగ్ అలర్ట్.. వచ్చేఏడాది నుంచి కొత్త రూల్స్..!




ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారి సంఖ్య పెరిగిపోతుంటుంది. ఇప్పుడు పండల సీజన్ల నేపథ్యంలో ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లలో భారీ ఆఫర్లు ఉంటాయి. అయితే ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అందులో మీ పేరు, ఫోన్ నంబర్, డెలివరీ చిరునామా, లాగిన్ వివరాలు, చెల్లింపు సమాచారం ఉండవచ్చు. జనవరి 2027 నుండి అమల్లోకి రానున్న భారతదేశపు కొత్త వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను మరింత పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నిబంధనలు ధరల నిర్ణయం, విక్రేత వెల్లడింపులు, సెర్చ్ ర్యాంకింగ్‌లు, ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్‌లు, వినియోగదారుల డేటా, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో అవసరాలను కఠినతరం చేస్తాయి. పండుగ సీజన్ అయినా లేదా ఏదైనా సాధారణ రోజు అయినా, ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో కనిపించే "బంపర్ సేల్స్" "భారీ డిస్కౌంట్లు" వంటి ట్యాగ్‌లు తరచుగా మనల్ని ఆకర్షిస్తాయి. కానీ చాలాసార్లు, ఈ ఆఫర్లు కేవలం కంటికి కనిపించే మాయగానే మిగిలిపోతాయి. ఇప్పుడు, ఇ-కామర్స్ కంపెనీల ఈ మోసాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ "వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026ను జారీ చేసింది. ఇవి జనవరి 1, 2027 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయి. డిజిటల్ మోసాల నుండి వినియోగదారులను రక్షించడం ద్వారా స్వచ్ఛమైన మరియు పారదర్శకమైన ఇ-కామర్స్ వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త నిబంధనల యొక్క ప్రధాన ఉద్దేశ్యం. 2025 సంవత్సరపు గణాంకాలను పరిశీలిస్తే, జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (చీజు)లో మొత్తం 17.71 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో 29 శాతం (సుమారు 5.11 లక్షలు) కేవలం ఈ-కామర్స్ రంగం నుంచే వచ్చాయి. పెరుగుతున్న వినియోగదారుల ఆందోళనలకు ప్రతిస్పందనగా, అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు చీజు వ్యవస్థతో అనుసంధానం కావడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇది వినియోగదారుల సమస్యల వేగవంతమైన పరిష్కారానికి దోహదపడుతుంది.

మంగళవారం,
అక్టోబర్ 06 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## నాన్న కోసమే ఆ సినిమా చేశా.. ఇండస్ట్రీ వదిలేద్దామనుకున్నా



విలక్షణ నటుడు కమల్ హాసన్ కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పటికీ.. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్. నటనతో పాటు గాయనిగా, సంగీతంపై ఆసక్తి ఉన్న ఆర్టిస్ట్‌గా కూడా తన ప్రతిభను చాటుకుంది. అయితే సినీ ప్రయాణం ప్రారంభమైన సమయంలో మాత్రం ఆమె కెరీర్‌పై ఎన్నో సందేహాలు ఉండేవట. ముఖ్యంగా తాను నటించిన ఓ సినిమా విషయంలో శ్రుతి హాసన్‌కు తనపైనే నమ్మకం తగ్గిపోయిందట. శ్రుతి హాసన్‌కు సినిమాలతో పరిచయం చిన్న వయసులోనే ఏర్పడింది.తన తండ్రి కమల్ హాసన్ నటించిన చిత్రాల్లో బాలనటిగా కనిపించిన ఆమె.. సినిమాలపై పెద్దగా ఆసక్తి లేకపోయినా, కుటుంబ నేపథ్యం కారణంగా సినీ ప్రపంచాన్ని దగ్గరగా చూసింది. కమల్ హాసన్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'హే రామ్' సినిమాలో కూడా శ్రుతి హాసన్ కనిపించింది. ఈ చిత్రంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కుమార్తె పాత్రలో ఆమె నటించింది. అయితే ఆ పాత్రను చేసే విషయంలో తన తండ్రి కమల్ హాసన్‌దే కీలక పాత్ర అని శ్రుతి గతంలో వెల్లడించింది. ఆ పాత్రలో నటించమని కమల్ హాసన్ తనను ప్రత్యేకంగా కోరారని ఆమె చెప్పింది. తన తండ్రి కమల్ హాసన్ నటించిన చిత్రాల్లో బాలనటిగా కనిపించిన ఆమె.. సినిమాలపై పెద్దగా ఆసక్తి లేకపోయినా, కుటుంబ నేపథ్యం కారణంగా సినీ ప్రపంచాన్ని దగ్గరగా చూసింది. కమల్ హాసన్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'హే రామ్' సినిమాలో కూడా శ్రుతి హాసన్ కనిపించింది. ఈ చిత్రంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కుమార్తె పాత్రలో ఆమె నటించింది. అయితే ఆ పాత్రను చేసే విషయంలో తన తండ్రి కమల్ హాసన్‌దే కీలక పాత్ర అని శ్రుతి గతంలో వెల్లడించింది. ఆ పాత్రలో నటించమని కమల్ హాసన్ తనను ప్రత్యేకంగా కోరారని ఆమె చెప్పింది. అయితే పెద్దయ్యాక హీరోయిన్‌గా తన సినీ కెరీర్‌ను ప్రారంభించిన శ్రుతి హాసన్‌కు తొలి రోజుల్లో ఆశించిన స్థాయిలో విజయాలు దక్కలేదు. 2009లో వచ్చిన హిందీ చిత్రం 'లక్'తో ఆమె హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా శ్రుతి హాసన్ కెరీర్‌కు ఆశించిన స్థాయిలో బలమైన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. అంతేకాదు.. సినిమాలో తన నటనను చూసుకున్న తర్వాత శ్రుతి హాసన్ కూడా సంతృప్తి చెందలేదట. తాను నటించిన విధానం తనకే నచ్చలేదని భావించిన శ్రుతి.. ఇక సినిమాల్లో కొనసాగకపోవడమే మంచిదని ఒక దశలో అనుకుందట. ఇండస్ట్రీ నుంచి తప్పుకోవాలని కూడా ఆలోచించినట్లు ఆమె గతంలో వెల్లడించింది.

## అందంలో అప్సరస ఆమె





సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత సెలబ్రిటీలకు, అభిమానులకు మధ్య దూరం చాలా వరకు తగ్గిపోయింది. ఒకప్పుడు హీరోహీరోయిన్లకు సంబంధించిన ఏ చిన్న సమాచారం తెలుసుకోవాలన్నా మ్యాగజైన్లు, టీవీ కార్యక్రమాలు లేదా వార్తలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సెలబ్రిటీలు తమకు సంబంధించిన విషయాలను స్వయంగా సోషల్ మీడియా వేదికల ద్వారా అభిమానులతో పంచుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వచ్చిన తర్వాత ఈ ట్రెండ్ మరింత పెరిగింది. సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు తమ వ్యక్తిగత జీవితంలోని ఆసక్తికరమైన విషయాలు, ట్రావెల్ ఫొటోలు, చిన్ననాటి జ్ఞాపకాలు, ఫ్యామిలీ ఫొటోలు, స్పెషల్ మూమెంట్స్‌ను సెలబ్రిటీలు అభిమానులతో షేర్ చేస్తున్నారు. దీంతో వారు పోస్ట్ చేసే ప్రతి ఫొటో, వీడియో కొద్ది నిమిషాల్లోనే వైరల్‌గా మారుతోంది. అలాంటి ఓ పాత ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వచ్చిన తర్వాత ఈ ట్రెండ్ మరింత పెరిగింది. సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు తమ వ్యక్తిగత జీవితంలోని ఆసక్తికరమైన విషయాలు, ట్రావెల్ ఫొటోలు, చిన్ననాటి జ్ఞాపకాలు, ఫ్యామిలీ ఫొటోలు, స్పెషల్ మూమెంట్స్‌ను సెలబ్రిటీలు అభిమానులతో షేర్ చేస్తున్నారు. దీంతో వారు పోస్ట్ చేసే ప్రతి ఫొటో, వీడియో కొద్ది నిమిషాల్లోనే వైరల్‌గా మారుతోంది. అలాంటి ఓ పాత ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఫొటోలో ప్రముఖ నటి రోజాతో కలిసి ఓ చిన్నారి కనిపిస్తోంది. చిన్నప్పుడు ఎంతో అమాయకంగా కనిపిస్తున్న ఆ అమ్మాయి.. ఇప్పుడు మాత్రం టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు, సోషల్ మీడియాలోనూ మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇంతకీ రోజాతో ఉన్న ఆ చిన్నారి ఎవరు.? ఫొటోను చూసిన వెంటనే చాలామందికి ఆమె ఎవరో గుర్తుపట్టడం కాస్త కష్టంగానే ఉంటుంది. అయితే ఒకసారి ఆమె పేరు తెలిస్తే.. 'అరే.. ఈ అమ్మాయేనా?' అని ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే ఇప్పుడు ఆమె తెలుగు ప్రేక్షకులకు బాగా పరిచయమైన సెలబ్రిటీ.

## బిగ్ బాస్ తెలుగు 10 నుంచి సృష్టి వ్యాకరణం ఎలిమినేషన్..



బిగ్ బాస్ తెలుగు 10వ సీజన్‌లో మరో కీలక ఎలిమినేషన్ చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఆ తర్వాత అగ్నిపరీక్ష ద్వారా గుర్తింపు తెచ్చుకున్న సృష్టి వ్యాకరణం.. బిగ్ బాస్ హౌస్‌లో తన ప్రయాణాన్ని ముగించినట్లు సమాచారం. నాలుగో వారంలో జరిగిన ఎలిమినేషన్‌లో ఆమెకు తక్కువ ఓట్లు రావడంతో బయటకు వెళ్లాల్సి వచ్చిందనే ప్రచారం జరుగుతోంది. బిగ్ బాస్‌లోకి అడుగుపెట్టిన తర్వాత సృష్టి వ్యాకరణం తనదైన శైలిలో గేమ్ ఆడేందుకు ప్రయత్నించింది. అయితే హౌస్‌లో ఆమెకు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల నుంచి మద్దతు లభించలేదనే టాక్ వినిపించింది. ముఖ్యంగా నామినేషన్ సమయంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు ఆమె ఓట్లు తక్కువ పడేలా చేశాయని సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బిగ్ బాస్ తెలుగు 10 నాలుగో వారం ఎలిమినేషన్ ప్రక్రియలో సృష్టి వ్యాకరణం, దేబ్జానీ, అమన్ తదితరులు డేంజర్ జోన్‌లో ఉన్నారు. మొదట్లో ఓటింగ్ లెక్కల్లో సృష్టి కొంత వెనుకబడినట్లు వార్తలు వచ్చాయి. చివరి వరకు ఓటింగ్ ట్రెండ్స్‌లో మార్పులు కనిపించినప్పటికీ.. చివరకు సృష్టి ఎలిమినేట్ అయినట్లు సమాచారం.చిరంజీవి, వెంకటేష్‌లతో కనిపించిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా.? సోషల్ మీడియాను ఊపేస్తుందిగా..ప్రేక్షకుల ఓట్లే ఆమె ఎలిమినేషన్‌కు ప్రధాన కారణంగా నిలిచాయని ప్రస్తుతం ప్రచారం జరుగుతోంది. హౌస్‌లో సృష్టి వ్యాకరణం ప్రయాణంలో సుధీర్‌తో జరిగిన వివాదం ఎక్కువగా చర్చకు వచ్చింది. నామినేషన్ సమయంలో ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ సమయంలో సృష్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సుధీర్‌పై సృష్టి చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోపంలో ఆమె చేసిన వ్యాఖ్యలు, ఆమె ప్రవర్తనపై హౌస్‌లోనూ బయటా చర్చ జరిగింది. ఈ ఘటన తర్వాత సృష్టి గేమ్‌పై ప్రేక్షకుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయని బిగ్ బాస్ వర్గాల్లో టాక్

## ఆయనతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేను..



టాలీవుడ్‌లో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు పూరి జగన్నాథ్‌కు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులు, సన్నిహితులు ఉన్నారు. ముఖ్యంగా ఆయనతో కలిసి పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్లు పూరి వర్కింగ్ స్టైల్ గురించి తరచూ ఆసక్తికర విషయాలను వెల్లడిస్తుంటారు. తాజాగా నటుడు కృష్ణుడు కూడా పూరి జగన్నాథ్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన పోకిరి సినిమా టాలీవుడ్‌లో ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాతో పూరి జగన్నాథ్‌కు ఉన్న ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్ మరింత బలంగా ప్రేక్షకులకు పరిచయమైంది. అయితే తనకు పూరితో ఉన్న అనుబంధం నటుడిగా ప్రారంభం కాలేదని కృష్ణుడు వెల్లడించారు. పోకిరి సినిమా సమయంలో ఆయన దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు లభించిందని తెలిపారు. ఆ సమయంలో పూరి జగన్నాథ్ పని చేసే విధానాన్ని దగ్గరగా గమనించే అవకాశం రావడం తనకు ఎంతో ఉపయోగపడిందని చెప్పారు.పోకిరి తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన బుజ్జిగాడు సినిమాలో నటుడిగా మంచి పాత్రను దక్కించుకున్నానని కృష్ణుడు గుర్తు చేసుకున్నారు. ఒక దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసిన తర్వాత అదే దర్శకుడి సినిమాలో నటుడిగా అవకాశం రావడం తన ప్రయాణంలో ప్రత్యేకమైన అనుభవమని పేర్కొన్నారు. పూరి జగన్నాథ్‌తో పనిచేసిన ఈ రెండు దశలు తన కెరీర్‌లో చాలా ముఖ్యమైనవిగా నిలిచిపోయాయని కృష్ణుడు తెలిపారు. పూరి జగన్నాథ్ వ్యక్తిత్వం గురించి మాట్లాడిన కృష్ణుడు.. ఆయనలో ఉండే ఎనర్జీ, ఉత్సాహం తనను ఎప్పుడూ ఆకట్టుకునేవని చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పూరి చాలా చురుగ్గా ఉంటారని, పని ఒత్తిడి ఉన్నప్పటికీ దాని ప్రభావం తనపై కనిపించనివ్వకుండా ఉండేవారని పేర్కొన్నారు.సెట్‌లో ఆయన వ్యవహరించే తీరు చాలా కూల్‌గా ఉన్నప్పటికీ.. సినిమా విషయంలో మాత్రం చాలా స్పష్టమైన ఆలోచనతో ముందుకు వెళ్తారని కృష్ణుడు వివరించారు. పూరి జగన్నాథ్‌కు సినిమా విషయంలో పూర్తి క్లారిటీ ఉంటుందని కృష్ణుడు అన్నారు. ఒక సన్నివేశం ఎలా

## మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..



సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. 'ఆర్య 2' తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను కలిసేందుకు ప్రయత్నించేవాడినని, ఉదయం గుడ్ మార్నింగ్,

## బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224